జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 4 సంచిక 334 | హైదరాబాద్, సెప్టెంబరు 24 శుక్రవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00


# నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు



హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ శాసనసభ ఎనిమిదో విడత సమావేశాలు శుక్రవారం నుంచి నిర్వహించనున్నారు. ఇప్పటికే అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే శాసనసభ, మండలి.. అక్టోబర్ 1 వరకు కొనసాగే అవకాశముంది. సభ జరిగే తేదీలు, ఎజెండా తదితరాలపై అసెంబ్లీ సమావేశాల తొలి రోజున జరిగే బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) భేటీలో నిర్ణయిస్తారు.శని, ఆది వారాల్లో విరామం తర్వాత తిరిగి ఈ నెల 27 నుంచి వరుసగా ఐదు రోజుల పాటు సభలు సాగే అవకాశముంది. ప్రొటెమ్ చైర్మన్ హోదాలో వెన్నవరం భూపాల్‌రెడ్డి తొలిసారి మండలి సమావేశాలను నిర్వహించనున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా 'దళితబంధు'కు చట్టబద్ధత కల్పించే బిల్లుతో పాటు మరో ఏడు బిల్లులు సభ ముందుకు వచ్చే అవకాశమున్నట్లు సమాచారం. కొన్ని ఆర్డినెన్స్‌లకు చట్టబద్ధత కల్పించే బిల్లులు కూడా ఇందులో ఉన్నట్లు తెలిసింది. వరి ధాన్యం కొనుగోలు, నదీ జలాల వివాదం, దళితబంధు పథకం, ఉద్యోగాల భర్తీ, సింగరేణి కాలనీలో ఆరేళ్ల చిన్నారిపై (మిగతా 2లో..)

# నేడు ఢిల్లీకి కేసీఆర్



హైదరాబాద్,సెప్టెంబరు 23, ప్రజాపాలన ప్రతినిధి: ఈ నెల 24వ తేదీన ముఖ్యమంత్రి కేసీఆర్ ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. రేపు ఉదయం ప్రారంభమయ్యే అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో సీఎం కేసీఆర్ పాల్గొననున్నారు. అనంతరం జరిగే బీఏసీ సమావేశంలో కేసీఆర్ పాల్గొని అసెంబ్లీ సమావేశాల ఎంజెడాను ఖరారు చేయనున్నారు. ఆ తర్వాత ఢిల్లీకి ముఖ్యమంత్రి పయనం కానున్నారు. ఈ నెల 25న కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌తో కేసీఆర్ సమావేశం కానున్నారు. 26వ తేదీన విజ్ఞానభవన్‌లో కేంద్ర హోం మంత్రిత్వశాఖ నిర్వహించే సమావేశంలో పాల్గొంటారు. అనంతరం ధాన్యం కొనుగోలు అంశంపై కేంద్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి పీయూష్ గోయెల్‌తో సీఎం సమావేశమై చర్చిస్తారు. 26న సాయంత్రం కేసీఆర్ హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం కానున్నారు.

# అన్ఫిట్ ఖరీదు ఆరు లక్షలు..!

## చేతులు మారిన 300 కోట్లు..?

- కార్మికులను దోచు పెట్టిన దళారులు
- కారుణ్య నియామకాల్లో కాసుల వర్షం
- వైద్యులతో యూనియన్ నాయకులకు ముక్కు
- సింగరేణి మెడికల్ బోర్డు లో మాయాజాలం
- ఆరోగ్యంగా ఉన్నా అన్ఫిట్ ఎలా అవుతారు అంటున్న స్థానిక ప్రజలు



(వెంకటస్వామి కామెర)

**ప్రభుత్వ కొలువుల ఆశ చచ్చిపోయింది. చేతిలో పనిలేదు, కొడుకు ఎదిగిపోయె , ఇంకో రెండేళ్ల ఐతే రిటైర్మెంట్ అవుతాను.అప్పుడు అందరం కూర్చుని తినుడే అనుకుని భవిష్యత్తుపై కలత చెందిన కార్మికుడు ఒక కార్మిక సంఘం నాయకుడుని కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నాడు. దీంతో సదరు నాయకుడు అన్ పిట్ కు ఆరు లక్షల కరీదు కట్టి సింగరేణి మెడికల్ బోర్డు లో ఒకడాక్టర్ ద్వారా అ కార్మికుడిని అన్ పిట్ చేయించాడు. దీంతో సిగరేణి కారుణ్య నియామకాల్లోని నిబంధనల ప్రకారం తన కొడుకుకు ఉద్యోగం వచ్చింది. ఇలా వందలాది మంది ఎంపికయ్యారు. విచిత్ర మేమిటంటే అనారోగ్యంగా ఉండి, పని చేయలేని స్థితిలో ఉన్న కార్మికులు పలువురు లంచం ఇచ్చుకోలేక పిట్ అయ్యారు.**

సెప్టెంబర్ 22, ప్రజాపాలన :సింగరేణిలో కారుణ్య నియామకాలు కొందరికి కాసుల పంట పండించాయి. మెడికల్ బోర్డు మాయాజాలం పుణ్యమా అని కార్మికులను దోచుకొని కార్లుకొనుక్కుని చికార్లు చేస్తున్నారని సిగరేణిలో చర్చ జరుగుతుంది. అన్ఫిట్ ఖరీదు ఆరు లక్షల నుండి 8 లక్షల వరకు డిమాండ్ చేయగా ఒక మహిళా నాయకురాలు పి ఏ మాత్రం నాలుగు లక్షలు తీసుకొని తమ వర్గం వారిని అన్ పిట్ చేయించుకున్నారని సమాచారం. ఏదేమైనా మెడికల్ బోర్డు మాయాజాలం లో కొందరు వైద్యుల చేతివాటం కార్మిక సంఘాల నాయకులకు కలిసి వచ్చింది. ఈ వ్యవహారం లో అవినీతి ని ప్రోత్సాహించిన వైద్యులు, పలు కార్మిక సంఘాల నాయకుల తో పాటు కోందరు రాజకీయ నాయకులు అందినంతా సంపాదించుకున్నారట. రెండు నెలల వ్యవది లో నే దాదాపు మూడు వందల కోట్లు చేతులు మారినట్లు అంచనా. వారసులకు ఉద్యోగం ఇప్పించుకున్న ఆనందంలో కార్మికులు, వారికి సహకరించి అందినంతా కూడ బెట్టుకున్నామని దళారులు, పలువురు వైద్యులు సంతోషం తో సంబరాల్లో మునిగి తేలుతున్నారట. ఈ మొత్తం వ్యవహారం లో సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నవారంతా సంతోషంగా ఉండగ

(మిగతా 2లో..)

# రాష్ట్రాలు ఒప్పుకోవు.. పెట్రోల్ ధరలు తగ్గవు..!

## కేంద్రమంత్రి హర్‌దీప్ సింగ్ పురి



కోల్‌కతా, సెప్టెంబరు 23, ప్రజాపాలన ప్రతినిధి:పెట్రోల్, డీజిల్ వంటి చమురు ఉత్పత్తులు వస్తు, సేవల పన్ను(జీఎస్‌టీ) పరిధిలోకి తెచ్చేందుకు రాష్ట్రాలు సుముఖంగా లేవని, అందుకే దేశంలో పెట్రోల్ ధరలు దిగివచ్చే అవకాశాలు లేవని కేంద్రమంత్రి హర్‌దీప్ సింగ్ పురి అన్నారు. భవానీపూర్‌లో ఎన్నికల ప్రచారం నిమిత్తం కోల్‌కతా వచ్చిన ఆయన పీటీఐ వార్తా సంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చారు. "పెట్రోల్ ధరలను తగ్గించాలని అనుకుంటున్నారా? అని మీరు(మీడియాను ఉద్దేశిస్తూ) అడిగితే మా సమాధానం 'అవును' అని చెబుతాం. అదే పెట్రోల్ ధరలు ఎందుకు తగ్గడం లేదు? అని అడిగితే మాత్రం.. దానికి కారణం రాష్ట్రాలే అని చెప్పాలి. ఇంధన ఉత్పత్తులను జీఎస్‌టీ పరిధిలోకి తెచ్చేందుకు రాష్ట్రాలు అంగీకరించట్లేదు. లీటర్ పెట్రోల్ ధరలో కేంద్రానికి వచ్చే వాటా రూ. 32. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధర బ్యారెల్‌కు 19 డాలర్లు ఉన్నప్పుడు పెట్రోల్‌పై రూ. 32 పన్ను వసూలు చేశాం. ఇప్పుడు అంతర్జాతీయంగా చమురు ధర బ్యారెల్‌కు 75 డాలర్లుగా ఉంది. అయినప్పటికీ కేంద్రం రూ. 32 మాత్రమే వసూలు చేస్తోంది. దీంతోనే కేంద్రం ఉచిత రేషన్, ఉచిత గృహాలు, ఉజ్వల వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది" అని కేంద్రమంత్రి చెప్పుకొచ్చారు. ఇటీవల జరిగిన జీఎస్‌టీ మండలి 45వ సమావేశంలో పెట్రోఉత్పత్తులను జీఎస్‌టీ పరిధిలోకి తెచ్చే అంశంపై చర్చ జరిగిన విషయం తెలిసిందే. అయితే, ఇందుకు అనేక రాష్ట్రాలు సుముఖత చూపలేదని, ప్రభుత్వాల ఆదాయాలపై ప్రభావం పడే వీలుండటమే ఇందుకు కారణమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. పెట్రో ఉత్పత్తులను జీఎస్‌టీ పరిధిలోకి తీసుకురావడానికి ఇది సరైన సమయం కాదని ఆమె అన్నారు.

# మరో 'మహా' ఘోరం

## 15ఏళ్ల బాలికను బ్లాక్‌మెయిల్ చేసి 29మంది అత్యాచారం!

ముంబయి,సెప్టెంబరు 23, ప్రజాపాలన ప్రతినిధి: మహారాష్ట్రలో మరో ఘోరం వెలుగుచూసింది. ఇటీవల ముంబయిలో నిర్భయ తరహా ఘటనను ఇంకా మరిచిపోకముందే.. ఠాణే జిల్లాలో మరో దారుణం వెలుగులోకి వచ్చింది. పదిహేనేళ్ల బాలికపై గత కొన్ని నెలలుగా 29 మంది మృగాళు అత్యాచారానికి పాల్పడుతున్న పాశవిక ఘటన కలవరపెడుతోంది. బాధితురాలు పోలీసులను ఆశ్రయించడంతో ఈ విషయం వెలుగుచూసింది. నిందితుల్లో ఇద్దరు మైనర్ బాలురు ఉండటం గమనార్హం. వారంతా ఆమెను బ్లాక్‌మెయిల్ చేసి, బెదిరించి ఈ అఘాయిత్యాలకు పాల్పడినట్లు బాలిక తన ఫిర్యాదులో పేర్కొంది.

**వీడియో చిత్రీకరించి.. బ్లాక్‌మెయిల్ చేసి!**

డోంబివలీలోని మన్పడా పోలీసుల వివరాల ప్రకారం.. బాధితురాలి స్నేహితుడు, ఈ ఘటనలో ప్రధాన నిందితుడు.. తొలుత ఈ ఏడాది జనవరిలో ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ క్రమంలో వీడియో తీశాడు. ఇది కాస్త మరో వ్యక్తి వద్దకు చేరడంతో.. అతను ఆమెను బ్లాక్‌మెయిల్ చేయడం మొదలుపెట్టాడు. వీడియోను బయటపెడతానని బెదిరించి, ఆమెపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఇలా ఈ ఏడాది సెప్టెంబరు వరకు 29 మంది తనపై లైంగిక (మిగతా 2లో..)

# పండుగలే లక్ష్యం..

## 40మంది ఉగ్రవాదులు చొరబడేందుకు పన్నాగం!



దిల్లీ, సెప్టెంబరు 23, ప్రజాపాలన ప్రతినిధి:రాబోయే పండుగ రోజుల్లో దేశంలో భారీ దాడులకు తెగబడేందుకు ఉగ్ర సంస్థలు కుట్ర పన్నుతున్నాయని నిఘా వర్గాలు మరోసారి హెచ్చరించాయి. మన దేశంలోకి చొరబడేందుకు 40 మంది అఫ్గాన్ ఉగ్రవాదులు పన్నాగాలు రచిస్తున్నట్లు తెలిపింది. పాక్ మద్దతుతో దేశంలోకి చొరబడేందుకు వారంతా సిద్ధంగా ఉన్నట్టు హెచ్చరించింది. పాక్‌లోని ఐఎస్ఐ అండతో సరిహద్దులు దాటేందుకు అఫ్గాన్ మూకలు ప్రయత్నిస్తున్నాయని తెలిపింది. వీరికి ఐఎస్ఐ టిఫిన్‌బాంబుల తయారీలో పాక్ శిక్షణ ఇచ్చిందని అప్రమత్తంచేసింది. జమ్మూకశ్మీర్‌లోకి చొరబడి దాడులు చేయవచ్చని హెచ్చరించింది. ఈ మేరకు పారామిలటరీ, రాష్ట్ర పోలీసులను నిఘా సంస్థలు అప్రమత్తం చేశాయి. ముష్కరుల కదలికలపై పక్కా సమాచారం ఉందని వెల్లడించాయి.

**ఉరీ సెక్టార్ వద్ద ముగ్గురు ముష్కరుల హతం!**

మరోవైపు, జమ్మూకశ్మీర్‌లోని బారాముల్లా జిల్లా ఉరీ సెక్టార్ వద్ద నియంత్రణ రేఖ సమీపంలో పాక్ (మిగతా 2లో..)




# ప్రజలపై భారాలు మోపుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**సెప్టెంబర్ 27న తలపెట్టిన భారత్ బంద్ ను విజయవంతం చేయండి: సిపిఎం**



మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్ 23, ప్రజాపాలన :ప్రజలపై భారాలు మోపుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పడంకోసం ఈ నెల 27న తలపెట్టిన భారత్ బంద్ ను విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సంకె రవి కోరారు. గురువారం లక్షట్టిపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో సిపిఎం పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు . దేశంలో అధికారంలో ఉన్నటువంటి నరేంద్ర మోడీ ప్రభుత్వం. ఆదాని, అంబానీలకు లాభం చేకూర్చే విధంగా రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచిందని అన్నారు. రైతులు పండించే పంటలకు కనీస మద్దతు ధర లేకుండా మోడీ ప్రభుత్వం దేశ, విదేశీ కార్పొరేట్ సంస్థలకు అనుకూల విధానాలను రూపకల్పన చేసి వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టివేసె ప్రయత్నం అవలంబిస్తోందని విమర్శించారు. ఈ చట్టాలు దేశంలో అమలైతే రైతులందరూ వారి పొలాల్లోనే బానిసలుగా మారే అవకాశం ఉందని అన్నారు. అదేవిధంగా నూతన విద్యుత్ సవరణ బిల్లును విరమించుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలోని ప్రభుత్వ సంస్థలన్నింటినీ కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పే ప్రయత్నంలో ఉందని , ప్రభుత్వ సంస్థలైన ఎల్ఐసి, ఎయిర్ లైన్స్, రైల్వే, బిఎస్ఎన్ఎల్, సింగరేణి, ప ఇప్పుడు వ్యవసాయ రంగాన్ని కూడా ఆదాని, అంబానీలకు దోచి పెట్టె ప్రయత్నంలో బీజేపీ వ్యవహరిస్తోందని అన్నారు. ఇప్పటికైనా వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవడానికి, ప్రభుత్వ సంస్థలలను ప్రైవేటుపరం చేయడాన్ని వ్యతిరేకిస్తూ, కొత్తగా తీసుకొచ్చె లేబర్ కోడ్ లను రద్దు చేయాలని అన్నారు. పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలంటూ ఈనెల 27న దేశ వ్యాప్తంగా జరిగేటువంటి భారత్ బందులో వ్యాపారులు, విద్యార్థులు, యువత,మేధావులు, ప్రజాసంఘాలు, అభ్యుదయవాదులు,ఇతర ప్రజా సంఘాల,రాజకీయ పార్టీల నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు కనిగరపు అశోక్,దుంపల రంజిత్ కుమార్, మండల నాయకులు విజయ్,అడ్లూరి హరీష్ కుమార్, బైరం లింగన్న, సురేష్, లక్ష్మి,రబియా, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**ఆలంపల్లిలోని 13వ వార్డులో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన**

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**




వికారాబాద్ బ్యూరో 23 సెప్టెంబర్ ప్రజాపాలన : కరోనా కష్టకాలంలో కూడా అభివృద్ధి పనులను కొనసాగించామని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్ అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని ఆలంపల్లి గ్రామంలోని 13వ వార్డులో వార్డ్ కౌన్సిలర్ మేక పావని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మేక చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 13వ వార్డు ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి మున్సిపల్ పరిధిలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలని కౌన్సిలర్ మేక పావనిని కోరారు. వార్డులో అపరిష్కృత సమస్యలు ఏమైనా ఉంటే నా దృష్టికి తీసుకురావాలని సూచించారు. వార్డు కౌన్సిలర్ మేక పావని మాట్లాడుతూ వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేయుటకు అహర్నిశలు కృషి చేస్తున్నానని వివరించారు. దీర్ఘకాలికంగా అపరిష్కృత సమస్యలు ఏమైనా ఉంటే ఎమ్మెల్యే దృష్టికి తెచ్చి పరిష్కరించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. 9.50 లక్షల రూపాయల నిధులతో 13వ వార్డులో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టనున్నామని ఉద్ఘాటించారు. 5 లక్షల రూపాయల నిధులతో అత్తెల్లి నాగేశ్ ఇంటి నుండి న్యాయవాది శంకరయ్య ఇంటివరకు, 4.50 లక్షల రూపాయల నిధులతో నర్సింలు ఇంటి నుండి నాగేశ్ ఇంటి వరకు సిసి రోడ్లు నిర్మాణం చేస్తామని వివరించారు.

ఎమ్మెల్సీ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే :

గురువారం ఉమ్మడి జిల్లా మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్సీ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డికి తన నివాసంలో వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ నియోజకవర్గ నాయకులతో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయురారోగ్యాలతో జీవించాలని అన్నివిధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ అభివృధికి తోడ్పాటును అందించాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్ల పల్లి రమేష్ టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి కౌన్సిలర్లు చిట్యాల అనంత్ రెడ్డి మల్లేపల్లి నవీన్ కుమార్ పిఎసిఎస్ చైర్మన్ ముత్యంరెడ్డి పీఏసీఎస్ వైస్ చైర్మన్ గడ్డమీది పాండు ముదిరాజ్ మున్సిపల్ కో ఆప్షన్ నెంబర్ అప్జల్ పాష ( షకీల్ ) వికారాబాద్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు పులిమద్ది గయాజ్ సుభాన్ రెడ్డి ఎన్నేపల్లి షఫీ తదితర టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి జాతీయ స్థాయి అవార్డు




బోనకల్ ప్రజా ప్రతినిధి సెప్టెంబర్ 23: బోనకల్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గత మూడు సంవత్సరాల నుండి అంచెలంచెలుగా కష్టించి జాతీయస్థాయి అవార్డు పొందడానికి కృషి చేయడం జరిగింది. జాతీయస్థాయి అవార్డు సాధనలో భాగంగా 2019 లో రాష్ట్ర స్థాయి కాయకల్ప అవార్డు పొందడం జరిగింది. ఆ తర్వాత జిల్లా వైద్య శాఖ అధికారుల బృందం మరియు రాష్ట్ర వైద్య శాఖ అధికారుల బృందం పరిశీలించి కేంద్ర వైద్య శాఖ అధికార బృందాలకు నివేదిక పంపడం జరిగింది. కేంద్ర బృందం పరిశీలించుటకు కోవిడ్ కారణంగా బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రాకుండా ఆన్లైన్ పర్చువల్ ప్రోగ్రామింగ్ ద్వారా జులై నెలలో పరిశీలించడం జరిగింది. ఈ పరిశీలనలో ఆరు డిపార్ట్మెంట్లు ఓ పి డి, ఐ పి డి, ల్యాబ్, డెలివరీ రూమ్ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల రికార్డులు పరిశీలించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్టాఫ్ అందరినీ ఇంటర్వ్యూ చేసి అదేవిధంగా పేషెంట్లను కూడా ఇంటర్వ్యూ చేసి నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్, స్టాండర్స్ (ఎన్ క్యూ ఏ ఎస్ ) సర్టిఫికెట్ ప్రకటించడం జరిగింది. ఆరోగ్య శాఖ ప్రతి సంవత్సరం జాతీయ స్థాయిలో ఆరోగ్య ప్రమాణాలు పరిశీలించి జాతీయస్థాయి అవార్డు ప్రకటిస్తారు. దానిలో భాగంగా బుధవారం రోజున (22.09.2021) కేంద్ర ప్రభుత్వం వారు బోనకల్లు మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి జాతీయస్థాయి గుర్తింపు ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా 100కు 93.49% శాతం మార్కులు సాధించారని తెలపడం జరిగింది. రాష్ట్రస్థాయిలో ఎన్నడూ ఏ ఆరోగ్య కేంద్రానికి ఈ స్కోరు రాలేదు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని ప్రమాణాలను పరిశీలించి కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ వారు సంతృప్తి చెంది ప్రథమంగా బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు ఈ అవార్డును ప్రకటించారు. ఈ యొక్క ఫలితం మూడేళ్ల కృషి అని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర స్టాఫ్ అందరూ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ నంద్యాల బాలకృష్ణ, స్టాఫ్ నర్స్ భవాని, ఫార్మాసిస్ట్ రాధా లత, ల్యాబ్ టెక్నీషియన్ యాకూబ్ దియా, సి హెచ్ వో శ్రీనివాస రావు, హెల్త్ సూపర్వైజర్ దానయ్య, స్వర్ణ మార్తా బాయ్, రాజ్యలక్ష్మి, డీఈఓ నాగేశ్వరరావు, ఏఎన్ఎంలు మరియు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్ఫిట్ ఖరీదు ఆరు లక్షలు..!

(మొదటి పేజీ తరువాయి)

లంచాలు ఇచ్చుకోలేని అనారోగ్యంతో, బైపాస్ సర్జరీ అయిన పలువురు కార్మికులు పిట్ అయ్యి పనులు చేయలేక నరక యాతన పడుతున్నారని సమాచారం. అన్యాయం పై పోరాడే వారు సైతం పలువురు ఈ అవినీతి లో భాగస్వామ్యం కావడం వలన నిజమైన లబ్ధిదారుల (కార్మికుల) పక్షాన మాట్లాడే వారు కరువయ్యారని విమర్శలు వస్తున్నాయి.

**కారుణ్య నియామకాలు అంటే....**

సింగరేణి లో ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న వ్యక్తి హఠాత్తుగా మరణించిన, అనారోగ్య కారణాల వల్ల ఉద్యోగం చేయలేని స్థితిలో ఉన్నా , ఆ కుటుంబ సభ్యులు ఆసరా కోల్పోతారు. ఇబ్బందుల్లో కూరుకుపోతారు. ఇలాంటి కుటుంబాలను ఆదుకోవడం కోసం కారుణ్య నియామకాలు చేపట్టింది సింగరేణి యాజమాన్యం. సర్వీస్ రెండు సంవత్సరాలకు పైబడి ఉండి అనారోగ్య సమస్యల వల్ల ఉద్యోగం చేయలేని స్థితిలో ఏర్పడిన ఉద్యోగులకు, కార్మికుల కు వైద్య కారణాల వల్ల రిటైర్మెంట్ తీసుకుంటే ఉద్యోగి వారసులు ఉద్యోగం కు అర్హులౌవుతారు.

**అవినీతి జరిగుతుంది ఇలా..?**

తమ వారసులకు ఉద్యోగం ఇప్పించుకోవాలన్న ఆశతో సింగరేణి కార్మికులు దళారులను ఆశ్రయిస్తున్నారు.ఆ దళారులు మెడికల్ బోర్డు లో ఉన్న అవినీతి వైద్యులను సంప్రదించి అన్ఫిట్ ఖరీదు నిర్ణయించుకుంటున్నారు. అంతే కాకుండా రెండు సంవత్సరాల పైబడి సర్వీసు ఉన్న కార్మికుల ను ముందే గుర్తించి నేరుగా మంతనాలు జరుపుతున్న దళారులు సైతం ఉన్నారు. కార్మికుడికి నమ్మకం కలిగించడం కోసం దళారే ముందుగా లక్ష రూపాయరు కార్మికుడి చేతిలో పెట్టి అన్ పిట్ లెటర్ వచ్చాక ఒప్పందం ప్రకారం డబ్బులు తీసుకునేలా బాండు సైతం రాసుకుంటున్నారని సమాచారం. ఇప్పుడు అసలు కథ మొదలవుతుంది. ఆరోగ్యంగా ఉన్న కార్మికునికి వైద్యుల సూచనల మేరకు అక్కడ ఎలా ప్రవర్తించాలో సలహాలు, సూచనలు ఇస్తారు. వారిని వైద్యులు గుర్తు పట్టెందుకు ప్రత్యేక మాస్క్ లేదా ఇతర గుర్తులను దరింప జేస్తారు. విరిని చూడగానే వైద్యులకు తెలిసి పోతుంది. చకచకా పనులు జరిగిపోతాయి. తర్వాత ఎవరివాటా వారికి అందుతుంది. ఈ వ్యవహారం లో ఆరు నుంచి తోమ్మిది లక్షల వరకు ఒకొక్క వ్యక్తి దగ్గర నుంచి వసూళ్లు చేస్తున్నట్లు సమాచారం. ఈ.వ్యవహారం తేలాలంటే వైద్యులను మార్చి అన్ పిట్ అయిన వారందరికి రెండవసారి పరిక్షలు జరిపితే అవినీతి కుంభకోణం బద్దలౌతుందని పలువురు కార్మికు సంఘాల నాయకులు అంటున్నారు.

**సింగరేణిలో కారుణ్య నియామకాలు**

ఈ మధ్యకాలంలో సింగరేణి వ్యాప్తంగా కారు నియామకాలను చేపట్టే పడుతుంది సింగరేణి యాజమాన్యం. రెండు సంవత్సరాలకు పైబడి సర్వీస్ ఉండి పని చేయలేని కార్మికులకు మెడికల్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో సింగరేణి వ్యాప్తంగా కారుణ్య నియామకాలు ఇలా ఉన్నాయి.

శ్రీరాంపూర్ 2014,
మందమరి 1041,
బెల్లంపల్లి 189,
కొత్తగూడెం 434,
మణుగూరు 254,
ఇల్లందు 133,
రామగుండం ( 1) 827,
రామగుండం( 2) 434,
రామగుండం (3) 540,
భూపాలపల్లి 700,
కార్పొరేట్ 115.

సింగరేణి వ్యాప్తంగా 6,562 నియామకాలు చేపట్టనుంది.

# పండుగలే లక్ష్యం..

(మొదటి పేజీ తరువాయి)

నుంచి ఉగ్రవాదుల చొరబాటు ప్రయత్నాలను సైన్యం భగ్నం చేసింది. ముగ్గురు ఉగ్రవాదులను హతమార్చి వారి నుంచి భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్టు అధికారులు వెల్లడించారు. నియంత్రణ రేఖ వద్ద హత్లాంగ ప్రాంతంలో అనుమానిత వ్యక్తుల కదలికలను గుర్తించి ముష్కరులను హతమార్చినట్టు తెలిపారు. వారి నుంచి ఐదు రైఫిళ్లు, ఏడు పిస్తోళ్లు, గ్రనేడ్లు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

# మరో 'మహా' ఘోరం

(మొదటి పేజీ తరువాయి)

దాడికి పాల్పడినట్లు ఆమె బుధవారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో వారు నిందితులపై సామూహిక అత్యాచారం, పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేశారు.

బాధితురాలికి తెలిసినవారే..

ఈ వ్యవహారంపై స్థానిక ఏసీపీ దత్తాత్రేయ కరాలే మాట్లాడుతూ.. 'ఫిర్యాదు అందిన వెంటనే మేం స్పెషల్ డ్రైవ్ నిర్వహించాం. ఇప్పటివరకు ఇద్దరు మైనర్లతోసహా 23 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నాం. నిందితులంతా బాధితురాలికి, ప్రధాన నిందితుడికి తెలిసినవారే. వారంతా ఆమెను బ్లాక్‌మెయిల్ చేస్తూ, వివిధ సందర్భాల్లో లైంగిక దాడికి పాల్పడ్డారు' అని వివరించారు. బాధితురాలు ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతోందని, ఆమె హొఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు చెప్పారు. నిందితుడు చిత్రీకరించిన వీడియోతో సహా ఇతర ఆధారాలను దర్యాప్తు బృందం సేకరిస్తోందన్నారు. ప్రధాన నిందితుడే ఆ వీడియోను ఇతరులకు పంపాడని పేర్కొన్నారు.

## ప్రదీప్ పత్తి వంగడం రైతులకు ఎంతో ఉపయోగకరం: ఏఎస్ ఎం, శ్రీధర్




బెల్లంపల్లి సెప్టెంబర్ 23 ప్రజా పాలన ప్రతినిధి: ఆధ్యా సీడ్స్ వారి పత్తి రకం రైతులకు ఎంతో ఉపయోగకరం ఉంటుందని సంస్థ ఏరియా సేల్స్ మేనేజర్ మాదరి శ్రీధర్ అన్నారు. గురువారం నాడు బెల్లంపల్లి మండలం లోని కన్నాల గ్రామ పంచాయతీలో సంపత్ రావు అనే రైతు పొలంలో ప్రదీప్ ప్రతి రకం క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యా సీడ్స్ వారి ప్రదీప్ అనే ప్రత్తి విత్తన రకం ఎల్లప్పుడు పచ్చదనంతో ఉంటూ రసం పీల్చు పురుగులను తట్టుకొని పెద్ద పెద్ద కాయలుకాస్తూ, దగ్గరగా కాపు వస్తుందని ప్రత్తి తీయడానికి సులువుగా ఉంటుందని ప్రదీప్ అనే పత్తి రకం మిగిలిన అన్ని రకాల కంటే ముందుగా పంట చేతికి వస్తుందని అలాగే గులాబీ రంగు పురుగును, కాయతొలుచు పురుగులను తట్టుకొని ఉంటుందని దానికి తగిన సస్య రక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండలంలోని కన్నాల, లక్ష్మీపూర్, గాంధీనగర్, గొల్లగూడెం, గ్రామాలకు చెందిన దాదాపు 150 మంది రైతులు ఈ క్షేత్ర ప్రదర్శనలో పాల్గొన్నారని ఆయన తెలిపారు.

## చంద్రబాబు నాయుడు ని కలిసిన డాక్టర్ వాసిరెడ్డి రామనాథం



మధిర సెప్టెంబర్ 23 ప్రజా పాలన ప్రతినిధి:జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు ని మంగళగిరి జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిన్న కలిసి మధిరనియోజవర్గ పర్యటనకు, ఎన్టీఆర్ విగ్రహాల ప్రారంభించడానికి ఆహ్వానించగా సదరు కార్యక్రమాలకు వచ్చుటకు సమ్మతించిన చంద్రబాబు నాయుడు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, మల్లాది హనుమంతరావు. మరియ,తెలుగుదేశం రాష్ట్ర, ఖమ్మం పార్లమెంటరిపార్టీ ,మధిర నియోజకవర్గ నాయకులు మండలాల తెలుగుదేశం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సర్వీసెస్ పరీక్షల కొరకు ఆన్లైన్ పద్ధతిలో ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ శిక్షణ

**జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి**

మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్ 23, ప్రజాపాలన :యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్షలు (ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూ) – 2022 కొరకు ఎస్.సి., ఎస్.టి., బి.సి. అభ్యర్థులకు హైదరాబాద్ లోని రాజేంద్రనగర్లో గల గిరిజన ఐ.ఎ.ఎస్. స్టడీ సర్కిల్ ద్వారా 9 నెలలు ఆన్లైన్ పద్దతిన ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ శిక్షణ ఇచ్చేందుకు ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులను ఆబ్జెక్టివ్ టైప్, వ్రాత పరీక్ష (డిస్క్రిప్టివ్), ఆప్టిట్యూడ్ పరీక్ష ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని, దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం 3 లక్షల రూపాయలకు మించరాదని తెలిపారు. అభ్యర్థులు %ష్ట్రిజూ://ఙబ.సఎఆతీఙశ్రీవ.ఎస్త్రస్త్ర.స్త్రశీఙ.అఅ% లో లాగిన్ అయి అక్టోబర్ 17వ తేదీ లోగా ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఆన్లైన్ దరఖాస్తు, సూచనలు %ష్ట్రిజూ://ఙబ.సఎఆతీఙశ్రీవ.ఎస్త్రస్త్ర.స్త్రశీఙ.అఅ, ష్ట్రిజూ://ఓషన్.వశ్రీఖఅస్త్రుఖఖ.స్త్రశీఙ.అఅ% వెబ్సైట్లలో పొందుపర్చడం జరిగిందని, ఇతర వివరాలకు అన్ని పని దినములలో ఉదయం 10.30 గం౹౹ల నుండి సాయంత్రం 5 గం౹౹ల వరకు మొబైల్ నం. 6281766534 లో సంప్రదించవచ్చని, ఈ అవకాశాన్ని అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

అత్యాచారం, హత్య ఘటన వంటి అంశాలు సమావేశాల్లో చర్చకు వచ్చే అవకాశముంది.అసెంబ్లీ సమావేశాలను కొవిడ్ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. గతంలో మాదిరిగానే పోలీస్, మీడియా, అధికారులు, శాసనసభ, మండలి సభ్యుల వెంట వచ్చే సహాయ సిబ్బందిని పరిమిత సంఖ్యలో అనుమతించాలని నిర్ణయించారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యే ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు, పోలీసులు, మీడియా ప్రతినిధులు కోవిడ్ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలన్న గత నిబంధనను పాక్షికంగా సడలించారు. ఎవరికైనా కోవిడ్ లక్షణాలు ఉన్నట్లు అనుమానం ఉంటే పరీక్షలు చేయించుకునేందుకు వీలుగా అసెంబ్లీ ఆవరణలో కరోనా పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. వీటితో పాటు వ్యాక్సినేషన్ సెంటర్లు కూడా ఏర్పాటు చేసి అవసరమైన వారికి తొలి, రెండో దశ కోవిడ్ టీకాలు ఇవ్వాలని నిర్ణయించారు.

**అసెంబ్లీ పరిసరాల్లో ఆంక్షలు**

తెలంగాణ అసెంబ్లీ, శాసన మండలి సమావేశాలు శుక్రవారం నుంచి ప్రారంభమవుతున్న నేపథ్యంలో అసెంబ్లీ పరిసరాల్లోని 4 కి.మీ. పరిధిలో సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిషేధించినట్టు హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ అంజనీ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.వివిధ ప్రజా సమస్యలపై అసెంబ్లీలో జరిగే చర్చలకు ఎలాంటి ఆటంకం కలగకూడదని ఈ నిషేధాజ్ఞలు అమలు చేస్తున్నట్టు తెలిపారు. శుక్రవారం ఉదయం 6గంటల నుంచి అమల్లోకి వచ్చే ఈ నిషేధాజ్ఞలు అసెంబ్లీ, శాసన మండలి సమావేశాలు ముగిసే వరకూ వర్తిస్తాయని ఆయన తెలిపారు.



## ఎమ్మెల్యే సొంత గ్రామంలో పల్లె ప్రకృతి వనం పరిస్థితి ఇది

బెల్లంపల్లి సెప్టెంబర్ 23 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య గారి సొంత గ్రామం నెన్నెల మండలం జెండా వెంకటాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని గుడి పేటలో ఏర్పాటుచేసిన పల్లె ప్రకృతి వనం పరిస్థితి ఇది.అందరి గ్రామాల్లో అందరికీ పల్లె ప్రకృతి వనాలను అందంగా పెంచాలని చెపుతూ తన గ్రామంలోనే పట్టించుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రకృతి వనాలను స్థానిక గ్రామ సర్పంచ్ గానీ గ్రామ కార్యదర్శి గాని ఎటువంటి మొక్కలు నాటకుండానే నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని స్థానిక బిజెపి నాయకులు గోగు సురేందర్ ఆరోపించారు. ఈ విషయమై స్థానిక ఎంపిడిఓ, ఎం పీ వో లకు ఫిర్యాదు చేసిన ఫలితం లేదని, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి సర్పంచ్ గ్రామ కార్యదర్శి లపై విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.

## రైతులకు భూమి దక్కేంతవరకు పోరాటం చేస్తాం



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 23 ప్రజాపాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మేట్ మండల పరిధిలో బండ రావిరాల గ్రామం మైనింగ్ జోన్ లో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని తొమ్మిది రోజులుగా చేస్తున్న దీక్షకు మద్దతుగా గురువారం రోజు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాజీ ఎమ్మెల్సీ సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు . జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పగడాల యాదయ్య . సిపిఎం మండల కార్యదర్శి ఈ నరసింహ, న్యాయవాది అరుణ్ కుమార్ , సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కిషన్, భాస్కర్ ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు గుండె శివ కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రకాష్ కరత్ మల్లేష్ గురువారం రోజు దీక్షలో పాల్గొని రైతులకు నష్టపరిహారం వచ్చేంతవరకు సిపిఎం పార్టీ అండగా ఉంటుందని మీ పోరాటం లో ముందు బాగానే ఉంటుందని తమ్మినేని వీరభద్రం అన్నారు.

## ఇంటింటి టీకాకు మంచి స్పందన..



పాలేరు సెప్టెంబర్ 23 ప్రజాపాలన ప్రతినిధి :ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కరోనా నివారణ టీకా కునేలకొండపల్లి మండలం లో మంచి స్పందన లభిస్తుంది. శుక్రవారం మండల కేంద్రంలోనిమేజర్ పంచాయతీ లో టీకాల కోసం బారులు తీరారు. మండల పరిషత్అభివృద్ధి అధికారి యం. చంద్రశేఖర్ పర్యవేక్షణ చేపట్టారు. పంచాయతీలోసర్పంచ్ రాయపూడి నవీన్ వారికి తగు సౌకర్యాలను ఏర్పాటు చేశారు.అలాగే మండలంలోనికోనాయిగూడెం గ్రామం ఇంటింటికి వెల్లి బొట్టు పెట్టి టీకాలు వేస్తున్నారు. సర్పంచ్ పెంటమల్లపుల్లమ్మ,అధ్వర్యంలో ఏ యన్ యం పద్మ, ఆశా కార్యకర్త చెరుకుపల్లి బేబి, గ్రామ దీపిక కొమ్మినేని పుల్లమ్మ, అంగన్వాడీ టీచర్ వడ్లమూడి నాగమణి పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధనలక్ష్మి హంతకులను కఠినంగా శిక్షించాలి: బెల్లంపల్లి ఆర్యవైశ్య సంఘం డిమాండ్




బెల్లంపల్లి సెప్టెంబర్ 23 ప్రజా పాలన ప్రతినిధి: నల్గొండ జిల్లా మోషం పెల్లి గ్రామంలో వైశ్య మహిళ ధనలక్ష్మి నీ వివస్త్రను చేసి కిరాతకంగా హత్య చేసిన హంతకులను అరెస్టు చేసి శిక్షించాలని బెల్లంపల్లి ఆర్యవైశ్య యువజన సంఘం డిమాండ్ చేసింది.గురువారం నాడు స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో సంఘం అధ్యక్ష కార్యదర్శులు చిలువేరు దయాకర్, రేణికుంట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ చిరు వ్యాపారం చేసుకుంటూ బ్రతుకుతున్న ధనలక్ష్మి ప్రక్క గ్రామానికి వెళ్లి వస్తుండగా ఒంటరిగా వస్తున్న మహిళను గమనించిన లింగయ్య యాదవ్ మరియు పుల్లయ్య అనే వ్యక్తులు అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని అన్నారు. రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం పిలుపు మేరకు ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తూ నిందితులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చిలువేరు దయాకర్, కార్యదర్శి రేణికుంట్ల ప్రవీణ్, పాత భాస్కర్, నల్మాస్ సంతోష్, సముద్రాల రామన్న, బాల సంతోష్, వోల్లాల సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# కష్టమొచ్చినప్పుడు మీకు అండగా ఉంటాం: జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ

మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్ 23, ప్రజాపాలన :మీ కష్టమొచ్చినప్పుడు అండగా ఉంటామని కొక్కిరాల రఘుపతిరావు చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు,జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ నస్పూర్ మహిళలకు బరోసా ఇచ్చారు. గురువారం మంచిర్యాల నియోజకవర్గం నస్పూర్ పురపాలక సంఘం పరిధిలో కొక్కిరాల రఘుపతిరావు చారిటబుల్ ట్రస్ట్ అద్వర్యం లో చేపట్టిన బతుకమ్మ కానుక చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 3,4,5,6, 7,9,16,17వార్డులలో ని మహిళలకు చీరలను అందజేస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు రోజుల పాటు నస్పూర్ మున్సిపాలిటీ లో బతుకమ్మ చీరలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. గతంలోనే జిల్లా లో రఘుపతిరావు చారిటబుల్ ట్రస్ట్ లో బారీగా సభ్యులను బాగస్వామ్యం చేయగా సభ్య త్వం కలిగిన మహిళలకు గుర్తింపు కార్డులను అందజేశారు . ఆ కార్డు ఆధారంగా బతుకమ్మ చీర కానుకలను అందజే స్తున్నారు. మంచిర్యాల నియోజకవర్గంలో ఇప్పటికే 82 వేల మంది మహిళలకు చీరలను పంపిణీ చేయడానికి మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్సాగర్ రావు ,డీసీసీ అధ్యక్షురాలు సురేఖ లు సన్నాహాలు చేయగా జిల్లా కేంద్రంలో మంగళవారం లాంచనంగా ప్రారంభించారు. ట్రస్టులో సభ్యులు కాని మహిళలు తమకు చీరలు కావాలంటూ దరఖాస్తు చేసుకోవడం తో వారికి కూడా ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మరో ఏడేళ్లు చీరలను పంపిణీ చేస్తామని మహిళలకు భరోసా ఇచ్చారు. మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్ రావు గ ఇచ్చిన మాట తప్పే వ్యక్తిత్వం కాదని అన్నారు. అదేవిధంగా కరోన సమయంలో నియోజకవర్గంలోని ప్రజలకు మాస్కులు పంపిణీ చేయగా, కరోన నియంత్రణ ఇంజక్షన్ లు ఇప్పిం చినట్లు తెలిపారు. వేసవిలో ప్రజలకు తాగునీటి కష్టాలు తీర్చడంకోసం ట్యాంకర్ల ద్వారా నీటి సరపరా చేసిట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో



నస్పూర్ పట్టణ అధ్యక్షులు భూపతి శ్రీనివాస్, ఫ్లోర్ లీడర్ సుర్మిళ వేణు,కౌన్సిలర్లు తెనుగు లావణ్య దేవేందర్, మహిళా నస్పూర్ పట్టణ అధ్యక్షు రాలు అడెపు శ్యామల, నాయకులు దేవేందర్,చంద్రయ్య, అంగడి రాజేష్ ,మారు మల్లయ్య,రావి కిషన్, వనపర్తి రాజేష్, చిలుక మల్లేష్ ,కూర్మిళ మహేష్,నరిగే నరేష్, అత్కపురం సతీష్,దారవేని తిరుపతి,మహిళ నాయకురాళ్లు యశోద, అనూష , రాజేశ్వరి,పద్మ,లక్ష్మీ,హేమలత, కళావతి, సతమ్మ,స్రవంతి, శైలజ, పల్లవి, తదిత రులు పాల్గొన్నారు.

## తెలంగాణ రథసారథి బండి సంజయ్ కు మహిమాన్విత లడ్డు ను బహుమానంగా అందజేసిన నీలా రవి నాయక్



బాలాపూర్:సెప్టెంబర్23,ప్రజాపాలన ప్రతినిధి: బిజెపి తెలంగాణ అధ్యక్షుల తో పాటు పలువురు ప్రజా సంగ్రామ యాత్రలో పాల్గొన్న ఆ యాత్రకు ఇలాంటి అడ్డంకులు కలుగకుండా విజయవంతంగా కొనసాగాలని మీర్ పేట్ కార్పొరేషన్ రత్లవత్ నీలా రవి నాయక్ పేర్కొన్నారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనీ చింతలకుంట లో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఉత్సవ కమిటీ విఘ్నేశ్వరుని భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న మహిమాన్విత లడ్డు ను వేలం పాటలో 1.25 లక్షలకు కైవసం చేసుకున్న రత్లావత్ బ్రదర్స్. కార్పొరేటర్ నీలా రవి నాయక్ గణేశుని లడ్డు ప్రసాదాన్ని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ కు కానుకగా గురువారం ఉదయం 11 గంటలకు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నీల రవి నాయక్ మాట్లాడుతూ..... బిజెపి తెలంగాణ రాష్ట్ర రథసారథి బండి సంజయ్ కుమార్ తో కలసి పలువురు బీజేపీ నేతలు ప్రజా సంగ్రామ యాత్రలో చేస్తున్నటువంటి పాదయాత్ర కు ఎలాంటి అడ్డంకులు కలగకుండా విజయవంతంగా కొనసాగాలని కోరుకుంటూ, ఆ దేవదేవుని ప్రసాదాన్ని బహుమానంగా స్వీకరించగలరని కోరారు. బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ..... ఆ దేవ దేవుని ప్రసాదం అందించిన బిజెపి శ్రేణులలో నీలా రవి నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరు బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని కోరుతూ యాత్రను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అనిత నాయక్ , కార్పొరేటర్ మోడల బాలకృష్ణ, కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి గాజుల మధు, ఎస్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ బాలునాయక్, శివ, ప్రశాంత్ నాయక్, తదితరులు బిజెపి కార్యకర్తలు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.


## పేదల సంక్షేమానికి టిఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద పీఠం

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 23 ప్రజా పాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండల పరిధిలోని మేడిపల్లి గ్రామానికి చెందిన పట్నం నీలమ్మ భర్త బుచ్చయ్యకు ఎల్ ఓ సి 2 లక్షలు, తక్కల్లపల్లి తండాకు చెందిన రవావత్



మోతిరాంకు సీఎం సహాయక నిధి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సహకారంతో కింద రూ.2 లక్షల చెక్కు అందజేత. ఈ సందర్భంగా జడ్పిటిసి జంగమ్మ మాట్లాడుతూ.. నిరంతరం పేదల సంక్షేమమే ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పాశ్చ భాష, మేడిపల్లి గ్రామ సర్పంచ్ చిగురంత శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ అలంపల్లి సత్తమ్మ, సహకార సంఘం డైరెక్టర్ మక్కపల్లి స్వరూప శ్రీనివాస్, ఎంపీటీసీ మోరుగు శివలీల రమేష్, టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వడ్డేమోని కిషన్, టిఆర్ఎస్ నాయకులు కందుకూరి భాస్కర్, కలకొండ శ్రీశైలం, తక్కల్లపల్లి తండా సర్పంచ్ జగదీష్, మంతన్ గౌరెల్లి సర్పంచ్ విజయలక్ష్మీ కిషన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ ఎంఆర్ఓగా బాధ్యతలు స్వీకరించిన క్రిష్ణయ్య



వికారాబాద్ బ్యూరో 23 సెప్టెంబర్ ప్రజాపాలన : వికారాబాద్ ఎంఆర్ఓ గా ఎ ద వీ బాధ్యతలను క్రిష్ణయ్య స్వీకరించారు. నాగర్ కర్నూల్ కలెక్టరేట్ లో తహశీల్దార్ గా విధులు నిర్వహించి వికారాబాద్ ఎంఆర్ఓ గా బదిలీ అయ్యారు. 2003లో వికారాబాద్ ఆర్డిఓలో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగంలో చేరారు. 2009లో సీనియర్ అసిస్టెంట్ గా తాండూరు లో విధులు నిర్వహించారు. 2014లో పరిగిలో, 2017లో వికారాబాద్, డిప్యూటీ తహశీల్దార్ గా పని చేశారు. 2021లో నాగర్ కర్నూలుకు పదోన్నతిపై వెళ్ళారు. 2021 సెప్టెంబర్ లో నాగర్ కర్నూలు నుండి వికారాబాద్ ఎంఆర్ఓ గా బదిలీపై వచ్చారు.



## బీజేవైఎం మండల అధ్యక్షుడు గా కాలసాని నియామకం

బోనకల్: సెప్టెంబర్ 23ప్రజాపాలన ప్రతినిధి భారతీయ జనతాపార్టీ బోనకల్ మండల అధ్యక్షులు వీరపనేని అప్పారావు ఆధ్వర్యంలో బీజేవైఎం ఖమ్మం జిల్లా అధ్యక్షులు అనంత ఉపేందర్ గౌడ్ ఆదేశాలతో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కారంగుల మురళి కృష్ణ చేతుల మీదగా బీజేవైఎం బోనకల్ మండల అధ్యక్షులుగా ఆళ్ళపాడు గ్రామానికి చెందిన కాలసాని పరశురాము ని నియమిస్తూ నియామక పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలసాని పరుశురాం మాట్లాడుతూ నాకు ఈ పదవి రావడానికి కృషిచేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు అనంత్ ఉపేందర్ గౌడ్ , ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి జంపాల రవి, ఎన్ఆర్ఐ యువ నాయకులు బీపీ నాయక్ , %ూఎ% మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్లూరి సురేష్ , బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుగ్లోత్ నాగేశ్వరరావు , మండల ప్రధాన కార్యదర్శిలు గంగుల నాగయ్య , అల్లిక కాశయ్య కు కృతజ్ఞతలు తెలుపుకుంటూ నా పట్ల నమ్మకం ఉంచి నాకు అప్పగించిన బాధ్యతల పట్ల పార్టీ అభివృద్ధి కొరకు పార్టీ బలోపేతమే ద్యేయం గా గెలుపే బాటగా నిరంతరం కృషి చేస్తానని తెలుపుకున్నారు.



ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 24, సెప్టెంబరు 2021

# సత్యం దగ్ధమైతే న్యాయం ఎలా సాధ్యం..?

నేరం జరిగిపోయిందనేది రుజువు అవసరం లేని వాస్తవం. అందుకు ఆరేళ్ల చిన్నారి మృతదేహమే తిరుగులేని సాక్ష్యం. పల్లంకొండ రాజు (30) అనే యువకుడి పైన గట్టి అనుమానం. ఆ తరువాత అతను ఆత్మహత్య చేసుకున్నాడంటున్నారు. బతికున్న మనుషులెవరూ నిజం చెప్పే ధైర్యం చేయలేని సమాజంలో నిజం చెప్పగలిగేదీ, అతని మరణాన్ని విశ్లేషించేదీ ప్రాణం లేని అతని శరీరమే. ఆ రెండు మృతదేహాలూ నిజాలు చెప్పగలిగే సాక్ష్యాలు. చట్టం ప్రకారం, జీవించి ఉన్న వ్యక్తికి అనేకానేక అబద్ధాలు చెప్పే అవకాశం ఉంటుంది. నిజం చెప్పడానికి నాలుక ఉంటుంది కానీ చెప్పించేందుకు స్థిరంగా నిలబెట్టే వెన్నెముక ఉండదు. న్యాయశాస్త్ర అనుభవాల ప్రకారం మృతదేహం అబద్ధం చెప్పదు. బతికున్నపుడు ఆ శరీరంపై జరిగిన దాడుల నిజానిజాలను వెలికి తీసేందుకు శవం మీద మిగిలిన గాయాల మరకలు, శరీరం లోపలి దెబ్బతిన్న భాగాలు కుట్రలోతులను కూడా తెలియజేస్తాయి. మృతదేహం ఒక గొప్ప సాక్ష్యం. పడిపోయి కూడా నిలకడగా చెప్పగల సాక్ష్యాన్ని ఎవరు వింటారు, ఎవరు పరిశీలిస్తారు? మమ్ములను చూడండిరా బాబూ అని అరిచే శవ సాక్ష్యపు నిజాలను వెలికి తీసేదెవరు? సక్రమంగా నిష్పక్షపాతంగా, నిర్భయంగా శవపరీక్ష చేయడం ఈ రోజుల్లో ఒక పెద్ద సాహసం. మరి అటువంటి సాహసులు ఉన్నారా? రాజు పోస్ట్‌మార్టం పరీక్ష నిష్పాక్షికంగా నిర్భయంగా చేయగలిగారా? చిన్నారి పైన అత్యాచారం తరువాత హత్య జరిగిందని శవపరీక్షలో మాత్రమే తెలిసింది. ఎందుకంటే అమ్మాయి చనిపోయింది కనుక ఏం జరిగిందో నోటితో చెప్పజాలదు. నేరం చేసిన వాడు చెప్పనే చెప్పడు. చుట్టూ ఉండే జనానికి, అక్కడ లేని తల్లిదండ్రులకు ఏం జరిగిందో తెలియదు. ఆమెపైన ఏ నేరం జరిగిందో తెలుసుకోవడానికి బాలిక శవపరీక్ష నివేదిక ఉపయోగపడింది. అదే సూత్రం పాటించి, శవపరీక్ష నిష్పాక్షికంగా జరిపించి ఉంటే రాజును హత్య చేశారా లేక రాజే ఆత్మహత్య చేసుకున్నాడా అనే విషయం తేలిపోయేది. కాని అందుకు అవకాశమే లేకుండా సత్వర శవదహనం చేయించేశారు. శరవేగంగా శవపరీక్ష చేయడం అంతకన్న వేగంగా శవదహనం చేయడం వల్ల సాక్ష్యం దగ్ధమైపోయింది. మొదటి నేరానికి సాక్ష్యం హతురాలి శరీరం. అంత్యక్రియలు జరగక ముందు శవపరీక్ష నిర్వహించారు. రెండో నేరానికి ఏం మిగిలింది? నమ్మడానికి వీల్లేని శవపరీక్ష నివేదిక, వెలికి తీయడానికి వీల్లేకుండా దగ్ధం చేసిన మృతదేహం బూడిద మినహా! నిందితుడైనా నేరస్థుడైనా నేర వివరాలు తెలిసిన వాడయినా రాజు మాత్రమే. రాజు ఒక్కడే ఈ నేరం చేశాడా, మరెవరైనా ఉన్నారా? తెలియదు. తెలిసే అవకాశం కూడా లేదు. రాజును చంపేసిన తరువాత ఆ నేరం రుజువు చేయగలిగే అవకాశం లేకుండా పోయింది. ఇన్ని జాగ్రత్తలు ఎందుకు తీసుకున్నారు? ఎవరు తీసుకున్నారు? రాజు ముఖం మీద ఉన్న గాయాలు కోణార్క్ ఎక్స్‌ప్రెస్ ఢీ కొట్టడం వల్లనే ఏర్పడలేదని తేలితే రాజు ఆత్మహత్య చేసుకున్నాడన్న వాదన నిలబడదు. రైలు ఇంజన్ ముందు దుముకి జీవితం ముగించాడనుకుంటే, ఆ శరీరం జాగ్రత్తగా పట్టాల మీద ఉండడానికి బదులు ఎక్కడో విసిరినట్టు పడి ఉండేది. పట్టాల మీద తల పెట్టి పడుకుని ప్రాణం తీసుకుందామని అతను అనుకుని ఉంటే శరీరం మూడు ముక్కలై ఉండేది. పరుగెత్తే రైలు కింద పడి ఎంతో జాగ్రత్తగా ఆత్మహత్య చేసుకోవడం సాధ్యం కాదు. అన్నిటికీ మించి, పరుగెత్తే రైలు ముందు నిలబడాలన్నా పట్టాల పైన తల పెట్టాలన్నా చాలా ఎక్కువ ధైర్యం అవసరం. రాజు అంత ధైర్యం చేసి ఉంటాడా? రైలు ముందు పడితే అటువంటి దెబ్బలే తగులుతాయా? ఈ సంక్లిష్టమైన వివాదానికి సంబంధించిన నిజాలు కేవలం శవపరీక్షలోనే వెల్లడవుతాయి. అయితే ఆ నిజాన్ని కప్పిపుచ్చే ప్రయత్నాలే ఎప్పుడూ జరుగుతూ ఉంటాయి. 2019లో దిశ అత్యాచారం, హత్య జరిగిన సంఘటనలో నిందితులు నలుగురిని కాల్చేసిన ఆరోపణల పైన ఒక పిల్ విచారించిన సుప్రీంకోర్టు మళ్లీ శవపరీక్ష జరపాలని ఆదేశించింది. మొదటి శవపరీక్షను నమ్మలేదు. రఘురామ రాజు విషయంలోనూ అదే జరిగింది. పోలీసులు కొట్టిన దెబ్బల గాయాలపై ఏపీ వైద్యులు ఇచ్చిన నివేదికను విశ్వసించక సుప్రీంకోర్టు ఆదేశించడంతో ఆర్మీ ఆసుపత్రి మరోసారి వైద్యపరీక్షలు జరిపి గాయాలున్నాయని నిర్ధారించింది. ఈ కేసులో నేరం జరిగిన ఆంధ్రప్రదేశ్‌లో కాకుండా పక్క రాష్ట్రం తెలంగాణలో వైద్యపరీక్ష జరపాలని సుప్రీంకోర్టు ఎంతో ముందుచూపుతో ఆదేశాలు జారీ చేసింది. దిశ కేసులో నలుగురి నిందితుల మృతదేహాలను దహనం చేయలేదు కనుక మళ్లీ శవపరీక్ష చేయడానికి వీలైంది. కాని ఆరేళ్ల చిన్నారి కేసులో అనుమానితుడి శవాన్ని తగలబెట్టిన తరువాత న్యాయస్థానాల్లో నిజం రుజువు చేసే అవకాశం పూర్తిగా లేకుండాపోయింది. రాజు శవాన్ని తొందరపడి ఎందుకు కాల్చారన్నది ప్రశ్న. ఏ నిజం బయటపడుతుందని వీరు భయపడుతున్నారు? డాక్టర్లు ఎందుకు నిష్పాక్షికమైన వైద్యనివేదికలను, శవపరీక్షా నివేదికలను ఇవ్వలేకపోతున్నారు? భయం కావచ్చు. ఒత్తిడులు కావచ్చు. ప్రలోభాలు కూడా ఉండవచ్చు. రఘురామరాజుపై పోలీసుల థర్డ్ డిగ్రీ హింస జరిగిందా లేదా అనేది చాలా సీరియస్ విషయం. సుప్రీంకోర్టు కూడా జోక్యం చేసుకున్న తరువాతనే ఆంధ్ర డాక్టర్ల వైద్యనివేదిక అబద్ధాలపుట్ట అని తేలింది. డాక్టర్లు కావాలని తప్పుడు నివేదిక ఇస్తే, అందుకు కారణం ప్రాణాంతకమైన బెదిరింపులయి ఉంటే వారు శిక్షార్హులు కాదు. కానీ వారు కూడా ఉత్సాహంగా సాక్ష్యాలను తారుమారుచేయడానికి ప్రయత్నిస్తే మాత్రం నిలదీయాల్సిందే. పోలీసులే ఒత్తిడి చేసి ఉంటే అందుకు వారు కూడా చట్టపరమైన చర్యలను ఎదుర్కోవాలి. అయితే దారుణం ఏమంటే అసలు ఆ మాటే ఎవరూ మాట్లాడడం లేదు. నిర్భయ వంటి ఘటనల్లో నేరాలను నిజంగా నిర్ధారించాలంటే నిష్పక్షపాత వైద్యబృందం అవసరం. రక్షకభటులు, వైద్యులు ఒక్కటై, అధికారంలో ఉన్నవారి అడుగులకు మడుగులొత్తుతూ తప్పుడు వైద్యనివేదికలు, తప్పుడు శవపరీక్ష నివేదికలు ఇస్తూ పోతే పౌరుల ప్రాణాలకు తీవ్రమైన ప్రమాదం పొంచి ఉన్నట్టే కదా. ఈ నివేదికల ఆధారంగా కోర్టులు తీర్పులు ఇస్తే న్యాయస్థానాలను న్యాయమూర్తులను కూడా జనం నమ్మడానికి వెనుకాడతారు. రాజు మృతదేహం పట్టాలపై దొరికిందని తెలియగానే పౌరసంఘాలు, మహిళా, మానవహక్కుల సంఘాలు అప్రమత్తమై తాత్కాలిక సిజె ఇంటికి వెళ్లి ఒక మెమొరాండం సమర్పించారు. మంత్రిగారు ఎన్‌కౌంటర్ చేసి తీరతామని అన్నారని, కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎన్‌కౌంటర్ చేయడమే న్యాయమనే కొత్త న్యాయసూత్రాన్ని చెప్పారని, ఇందుకు అనుగుణంగా రాజును చంపేసే ఉంటారని, కనుక సక్రమంగా పోస్టుమార్టం చేయాలని, రాజు శవాన్ని దహనం చేయకుండా నిలిపివేయాలని వారు కోరారు. మరోవైపు శవపరీక్ష జరపడం, వెనువెంటనే దహనం చేయడం కూడ జరిగిపోయాయి. మరునాడు తెలంగాణ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. న్యాయస్థానం వెంటనే స్పందించి న్యాయ విచారణ జరపాలని ఆదేశించింది. కాని అక్కడ మిగిలిందేమిటి? మృతదేహాన్ని దహనం చేయగా మిగిలిన బూడిద. డాక్టర్లు ఇచ్చిన ఓ శవ నివేదిక. నేరగాడని మనమంతా నమ్ముతున్న రాజు మనముందు లేడు. అతని భార్య, తల్లి ఉన్నారు. వారిని, వారి బంధువులను పోలీసులు నిర్బంధించారు. రాజు దొరకకపోతే తమను జైలుకు పంపిస్తామని పోలీసులు అన్నారని, రాజు దొరికాడు కనుకనే తమను వదిలారని వారు చెప్పారు. రాజు నేరస్థుడని, కనుక అతడి తల్లిని, భార్యను కూడా నమ్మవద్దని సోషల్ మీడియాలో జనసైన్యం తీర్పులు చెబుతున్నారు! దిశ నిందితుల ఎన్‌కౌంటర్‌తో సహా అనేక అనుమానాస్పద ఎన్‌కౌంటర్ల నిజానిజాలు తేల్చాలని ప్రజా సంఘాలు, మీడియా (ఇదివరకు) పోరాడుతున్నాయి. మీడియా, ముఖ్యంగా సోషల్ మీడియా రెండురోజుల్లో నేరస్థుడు ఎవరో పోలీసుల సాయంతో కనిపెట్టి, వారే నేరగాళ్లని నిర్ధారించేస్తున్నాయి. కామాంధుడని, రేపిస్టు అని, హంతకుడని తీర్పుచెప్పి అతడు ఎలాగైనా చావడమే న్యాయమనీ, దేవుడు విధించిన శిక్ష అనీ సుప్రీంకోర్టు స్థాయిలో నెటిజన్లు ప్రకటిస్తున్నారు. ఈ అనుమానాస్పద మరణాలపై విచారణ, కోర్టుల్లో ప్రాసిక్యూషన్లు జరపడం, జైళ్లలో శిక్షలు అనుభవింపజేయడం లేదా ఉరితాళ్లు, తలారులు వంటివన్నీ వృథా అనే ధోరణిలోకి జనాన్ని తోసేస్తున్నారు. యథావిధిగా కంటికి కన్ను, పంటికి పన్ను అనే అనాగరక న్యాయాన్ని సరికొత్త రీతిలో అమలు పరుస్తున్నారు. అయితే ఆ నిర్వాకాన్ని ఇప్పుడు నకిలీ ఎన్‌కౌంటర్ అనడం లేదు. ఆ హంతక అన్యాయానికి ఆత్మహత్య అనే సరికొత్త నామకరణం చేశారు.

# ఆఫ్ఘనిస్తాన్‌లో చైనాకు సవాళ్ళు, చిక్కులు

ఆఫ్ఘనిస్తాన్ భవితవ్యం ఆందోళనకరంగా ఉంది. అమెరికా బలగాల ఉపసంహరణ ఈ ప్రాంత అనిశ్చితికి మరింత ఆజ్యం పోసింది. ఆఫ్ఘనిస్తాన్‌కు చైనాతో 90 కిలోమీటర్ల మేర సరిహద్దు వుంది. అందుకే ఆ దేశంలో జరిగే పరిణామాల పట్ల చైనా ఆందోళనతో ఉన్నది. ఆఫ్ఘనిస్తాన్‌లో అస్థిరత, హింస చైనా భద్రత, వ్యూహాత్మక ప్రయోజనాలపై నేరుగా ప్రభావం చూపిస్తాయి. 2001లో ఆఫ్ఘనిస్తాన్‌ను అమెరికా ఆక్రమించుకున్నప్పటి నుండి, ఆ దేశం గురించి చైనా పెద్దగా దృష్టి పెట్టలేదు. అప్పుడప్పుడూ ఆఫ్ఘన్ ప్రభుత్వానికి ఆర్థిక సాయం అందించడం, ఇరు దేశాల మధ్య వాణిజ్యాన్ని పెంపొందించడం వంటి వాటికే అది పరిమితమైంది. ఆఫ్ఘన్ నుండి బలగాల ఉపసంహరణ గురించి అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడడం మొదలుపెట్టినప్పటి నుండి చైనా రంగం మీదికి వచ్చింది. 2017లో, చైనా-ఆఫ్ఘనిస్తాన్-పాకిస్తాన్ త్రైపాక్షిక సహకార చర్చలు జరిగాయి. పాక్-ఆఫ్ఘన్ సంబంధాల్లో ఉద్రిక్తతలను తగ్గించడమే లక్ష్యంగా ఈ చర్చలు సాగాయి. 2020 జూన్‌లో నాల్గవ దఫా త్రైపాక్షిక చర్చలు చోటుచేసుకున్నాయి. ఈ ప్రాంతంలో శాంతిని నెలకొల్పేందుకు తాలిబన్లు తీసుకునే వైఖరిని బట్టి త్రైపాక్షిక చర్చల భవితవ్యం ఆధారపడివుంది.''2019లో చైనా ఆఫ్ఘన్ వస్తువులకు అయిదవ అతిపెద్ద ఎగుమతి కేంద్రంగా వుంది. తొలి నాలుగు స్థానాల్లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ), పాకిస్తాన్, భారత్, అమెరికా వున్నాయి. ఆఫ్ఘన్ మార్కెట్లకు నాల్గవ అతి పెద్ద దిగుమతి వస్తువుల కేంద్రంగా కూడా వుంది. తొలి మూడు స్థానాల్లో యుఎఇ, పాకిస్తాన్, భారత్ వున్నాయి. అమెరికా బలగాల ఉపసంహరణ, తాలిబన్లకు అకస్మాత్తుగా రాజకీయ అవకాశాలు దక్కిన నేపథ్యంలో, చైనా తన పొరుగు దేశం పట్ల ఆచరణాత్మక వైఖరిని అనుసరించింది. తాలిబన్లతో సంబంధాలు నెరపడానికి విముఖత ప్రదర్శించలేదు. చైనా దేశీయ, ప్రాంతీయ ప్రయోజనాలకు భంగం కలిగించని ఏ ప్రభుత్వంతోనైనా సహకరించడానికి సిద్ధంగా వున్నట్లు తెలిపింది. ఆఫ్ఘనిస్తాన్‌ను తాలిబన్లు కైవసం చేసుకోవడానికి ముందుగా, గ్రూపు ముఖ్య ప్రతినిధి బృంద నేత ముల్లా అబ్దుల్ ఘని బరాదర్ నేతృత్వంలోని తాలిబన్ అగ్ర నేతలకు చైనా ఆతిథ్యమిచ్చింది. ఆఫ్ఘన్ అంతర్గత వ్యవహారాల్లో చైనా జోక్యం చేసుకోబోదని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ ఇ స్పష్టం చేశారు. ఘర్షణలను విరమించి, ఆఫ్ఘన్ పక్షాల మధ్య చర్చల క్రమాన్ని వేగిరపరచాలని, దేశాన్ని మరో తీవ్రవాద కేంద్రంగా మారకుండా నివారించాలని వాంగ్ వివిధ ఆఫ్ఘన్ వర్గాలకు విజ్ఞప్తి చేశారు. తీవ్రవాద శక్తులతో గల సంబంధాలన్నింటినీ మొత్తంగా విడనాడాలని వాంగ్ తాలిబన్లను కోరారు. ఆఫ్ఘనిస్తాన్‌కు నాయకత్వం వహించగల బాధ్యతాయుతమైన రాజకీయ విభాగంగా వ్యవహరించాలని సూచించారు. తాము సుస్థిర ప్రభుత్వాన్ని అందిస్తామని చైనాకు తాలిబన్లు హామీ ఇచ్చారు. ఆఫ్ఘనిస్తాన్‌లో చైనా పెట్టుబడుల కోసం ఎదురుచూస్తున్నామని చెప్పారు. ఇప్పటికే చైనా, ఆఫ్ఘన్ పొరుగుదేశమైన పాకిస్తాన్‌లో పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టింది. ఆఫ్ఘన్ సెంట్రల్ బ్యాంక్ అయిన ది ఆఫ్ఘన్ బ్యాంక్‌లో దాదాపు 950కోట్ల



డాలర్ల విలువచేసే ఆస్తులను అమెరికా స్తంభింపచేసినట్లు తెలుస్తోంది. ఆఫ్ఘనిస్తాన్‌కు నగదు తరలింపును అడ్డుకుంది. డబ్బు అందుబాటులోకి రాకుండా ఐఎంఎఫ్ కూడా అడ్డుకుంది. చైనా తమకు ముఖ్య భాగస్వామి మాత్రమే కాదు, తమకు ఉన్న అసాధారణ అవకాశం కూడా అని తాలిబన్లు పేర్కొన్నారు. ఆఫ్ఘన్‌లో పెట్టుబడులు పెట్టడానికి, దేశ పునర్నిర్మాణానికి సిద్ధంగా వున్నానని చైనా స్పష్టమైన హామీ ఇచ్చిందని అన్నారు. అమెరికాతో భాగస్వామ్యం ఎప్పుడూ ఉద్రిక్తంగానే వుంటుందని తాలిబన్లు అర్థం చేసుకున్నారు. చైనా మద్దతు పొందాలంటే తాలిబన్లు దేశ వ్యవహారాలను చక్కదిద్దడంతో బాటు సమర్ధవంతమైన, చట్టబద్ధమైన రాజకీయ శక్తిగా ఆవిర్భవించాల్సి వుంది.''అమెరికా బలగాల ఉపసంహరణ తరువాత ఆఫ్ఘనిస్తాన్‌కు అత్యంత ఆవశ్యకమైన రాజకీయ నిష్పాక్షికత, ఆర్థిక రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు చైనా ముందుకొచ్చింది. దీనికి ప్రతిగా ఆఫ్ఘనిస్తాన్ కూడా కొన్ని చర్యలు చేపట్టింది. మౌలిక సదుపాయాలు, పరిశ్రమల నిర్మాణ రంగంలో చైనాకు గల సామర్థ్యాలు అపారం. దీంతో ఆఫ్ఘనిస్తాన్‌లో ఇంతవరకు ఎవరూ ఉపయోగించుకోని, దాదాపు లక్ష కోట్ల డాలర్ల విలువ చేసే ఖనిజ నిల్వలు చైనాకు అందుబాటులోకి వచ్చాయని న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది. ఇక, ఆఫ్ఘనిస్తాన్‌లో తాలిబన్ల పాలన చైనాకు అటు అవకాశాలతోబాటు చిక్కులను కూడా తెచ్చిపెడుతోంది. అన్నిటికన్నా ఈ ప్రాంత భద్రత చైనాకు ఎక్కువ ఆందోళన కలిగిస్తోంది. షింజియాంగ్ ప్రాంతం సురక్షితంగా ఉండాలని, పాకిస్తాన్‌లో పెట్టిన 6,200 కోట్ల డాలర్ల విలువ చేసే పెట్టుబడులకు తీవ్రవాద దాడుల నుండి రక్షణ ఉండాలని చైనా కోరుకుంటోంది. ఈ ఏడాది జులైలో, ఉత్తర పాకిస్తాన్‌లో దసు జల విద్యుత్ డ్యామ్‌పై పని చేసే తొమ్మిది మంది చైనా ఇంజనీర్లు ప్రయాణించే బస్సును ఉగ్రవాదులు పేల్చివేశారు. అంతకుముందు ఏప్రిల్‌లో, పాకిస్తానీ తాలిబన్లు చైనా రాయబారి వుంటున్న హొటల్‌పై ఆత్మాహుతి దాడికి పాల్పడ్డారు. దసు దాడులకు ఆఫ్ఘన్ తాలిబన్లను చైనా నిందించలేదు. ఆఫ్ఘన్ తాలిబన్లకు, పాకిస్తానీ తాలిబన్లకు మధ్య తేడాను చైనా స్పష్టంగా పాటిస్తోంది. పాకిస్తానీ తాలిబన్‌ను తీవ్రవాద సంస్థగాను...ఆఫ్ఘన్ తాలిబన్‌ను కీలకమైన సైనిక, రాజకీయ శక్తిగాను చైనా భావిస్తున్నది. దసు దాడులకు తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్తాన్ (టిటిపి)యే కారణమని చైనా విమర్శించింది. చైనా-పాకిస్తాన్ ఆర్థిక కారిడార్ (సిపిఇసి) సురక్షితంగా వుండాలని చైనా కోరుకుంటున్నది. భద్రతా పరమైన పరిస్థితులు నెలకొన్నప్పటికీ, బెల్ట్ అండ్ రోడ్ ఇనీషియేటివ్ (బిఆర్ఐ) ప్రణాళికలో ఆఫ్ఘనిస్తాన్ అత్యంత కీలకమైన రవాణా సంబంధాలను కలిగివున్నందున ఆఫ్ఘనిస్తాన్‌తో తమ ఆర్థిక సంబంధాలను మెరుగుపరచుకోవాలని చైనా ఆశిస్తున్నది. చైనాతో ఆఫ్ఘనిస్తాన్ అనుసంధానానికి సంబంధించి 50లక్షల అమెరికన్ డాలర్ల వ్యయంతో వాఖన్ కారిడార్ ప్రాజెక్టు ఇప్పటికే చేపట్టింది. బిఆర్ఐలో భాగంగా అంతకుముందు నిర్ణయించిన పలు ప్రాజెక్టులు ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదు. ఉదాహరణకు, చైనా ప్రభుత్వ రంగ సంస్థ ఎంసిసి, ఆఫ్ఘన్ ప్రభుత్వానికి మధ్య రాగి గనుల తవ్వకాల కాంట్రాక్ట్ పలు భద్రతాపరమైన సమస్యల మూలంగా ఆగిపోయింది.

ఎన్ని అడ్డంకులు, ఈ ప్రాంతంపై అమెరికా నీడ వున్నప్పటికీ చైనా-పాకిస్తాన్ ఆర్థిక కారిడార్‌ను ఆఫ్ఘనిస్తాన్ వరకు విస్తరించడంపై చైనా ఆసక్తిగా ఉన్నది. తిరిగి పెట్టుబడులు పెట్టడం ఆరంభించడానికి ముందు సురక్షితమైన, భద్రమైన వాణిజ్య వాతావరణం నెలకొనేలా చూడాలని చైనా కోరుకుంటున్నది. 2015 నుండి దాదాపు 97శాతం ఆఫ్ఘన్ వస్తువులు ఎలాంటి సుంకాలు లేకుండా చైనాకు ఎగుమతి అవుతున్నాయి.

ద్వంద్వ పన్నుల నివారణ (డిటిఎ) ఒప్పందంపై కొత్త తాలిబాన్ ప్రభుత్వం చైనాతో త్వరలో ఒక ఒప్పందంపై సంతకం చేయవచ్చని భావిస్తున్నారు. 2017 నుంచి స్తబ్దుగా ఉన్న చైనా-ఆఫ్ఘనిస్తాన్ ఆర్థిక, వాణిజ్య వ్యవహారాల జాయింట్ కమిటీ(జెసిఇటి)ని తిరిగి పట్టాలపైకి ఎక్కించేందుకు ఇది తోడ్పడుతుందని భావిస్తున్నారు.

కొన్ని ఆఫ్ఘన్ వస్తువులను చైనాకు ఎలాంటి సుంకాలు లేకుండా ఎగుమతి చేసేందుకు వీలు కల్పించే ఒప్పందాలపై 2014 ఆగస్టులో చైనా, ఆఫ్ఘనిస్తాన్‌లు సంతకాలు చేశాయి. ఆఫ్ఘనిస్తాన్ నుండి వచ్చే వస్తువుల్లో 97 శాతం ఎలాంటి సుంకాలు లేకుండా చైనాకు ఎగుమతి అవుతున్నాయి.

ఆఫ్ఘన్‌లోని కొత్త ప్రభుత్వం, చైనా రెండూ ఇరు దేశాల మధ్య శాంతి, సుస్థిరతలను, వాణిజ్య సంబంధాల మెరుగుదలను కోరుకుంటున్నాయి. ఈ రెండు దేశాల మధ్య సుస్థిరత, శాంతి, వాణిజ్య బంధం విరాజిల్లేందుకు అమెరికా అనుమతిస్తుందా అన్నదే ప్రశ్న. మానవ హక్కుల పట్ల ఆఫ్ఘన్, చైనాలకు నిబద్ధత లేదని అమెరికా ఇప్పటికే ప్రచారం అందుకుంది. ఈ రెండు దేశాల మధ్య సంబంధాలను దెబ్బ తీసేందుకు అమెరికా సైనిక మార్గాలను ఉపయోగించే పరిస్థితి లేదు.

కానీ చైనాకు మరీ దగ్గర కాకుండా ఆఫ్ఘనిస్తాన్‌ను నియంత్రించేందుకు ఆర్థిక ఆంక్షలను ఒక సాధనంగా ఉపయోగించే అవకాశాలైతే ఉన్నాయని కచ్చితంగా చెప్పవచ్చు. ఆఫ్ఘనిస్తాన్‌లో, పశ్చిమాసియాలో తీవ్రవాద శక్తులను ఎదుర్కొనగలిగిన గతానుభవం అమెరికాకు వున్నందున, ఒకపక్క తాలిబాన్లు సమీకృతులు కావడానికి అనుమతిస్తూ, మరోపక్క వివిధ ఆఫ్ఘన్ గ్రూపుల మధ్య అంతర్గత తగాదాలను రెచ్చగొట్టే యత్నాలు చేస్తోంది. షింజియాంగ్‌లో రాజకీయ సంక్షోభానికి కారణమయ్యేలా పరోక్ష ఘర్షణలను అమెరికా రెచ్చగొట్టవచ్చని చైనా ఆందోళన చెందుతోంది.

మొత్తంమీద, స్వతంత్ర ఆఫ్ఘనిస్తాన్ మరో సిరియాగా ఎక్కడ మారుతుందోనని యావత్ ప్రపంచం ఆందోళన చెందుతోంది. తమ సైనిక సామర్థ్యాన్ని రుజువు చేసుకోవడానికి, తమ వ్యూహాత్మక లక్ష్యాలను సాధించేందుకు సిరియాలో వివిధ జాతుల మధ్య ఎలా తగాదాలు పెట్టిందీ చూశాము. ఆఫ్ఘనిస్తాన్ లోనూ వీటిని పునరావృతం చేయాలని అవి చూస్తున్నాయి.

# దామస్తాపూర్ లో మిషన్ భగీరథ నీరు రావట్లేదు

## నీళ్ళు రావట్లేదని మా నాన్న పిట్టల శ్రీనివాస్ అడిగితే సర్పంచ్ దాడి చేస్తాడా?

## మా నాన్నకు జరుగరానిది జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని బాధితుని పిల్లలు ప్రశ్నించారు

## దామస్తాపూర్ లో పౌరునిపై దాడిచేసిన సర్పంచ్ జైపాల్ రెడ్డి పై విచారణ జరిపిన డిఎల్పిఓ అనిత, ఎంపిడిఓ వెంకట్రామ్ గౌడ్






వికారాబాద్ బ్యూరో 23 సెప్టెంబర్ ప్రజాపాలన : దామస్తాపూర్ గ్రామంలో గత రెండు నెలల నుండి మిషన్ భగీరథ నీరు రావట్లేదని గ్రామస్థులు తెలిపారని డిఎల్పిఓ అనిత, ఎంపిడిఓ వెంకట్రామ్ గౌడ్ లు సంయుక్తంగా అన్నారు. వికారాబాద్ జిల్లా పరిధిలో గల మర్పల్లి మండలానికి చెందిన దామస్తాపూర్ గ్రామంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య ఆదేశాల మేరకు డిఎల్పిఓ అనిత, ఎంపిడిఓ వెంకట్రామ్ గౌడ్ లు పౌరుడు పిట్టల శ్రీనివాస్ పై గ్రామ సర్పంచ్ జైపాల్ రెడ్డి ( ఘర్షణ ) దాడి చేసిన ఘటనపై విచారణ జరిపారు. ఈ సందర్భంగా వారు ప్రజాపాలన బ్యూరో రిపోర్టర్ ఫోన్ సంభాషణలో మాట్లాడుతూ.. దామస్తాపూర్ గ్రామంలో జరిగిన ఘర్షణ, దాడికి సంబంధించిన పూర్తి విచారణ చేసి నివేదిక ఇవ్వాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య ఆదేశించారని పేర్కొన్నారు. గ్రామానికి వెళ్ళి విచారణ చేపట్టామని వివరించారు. గ్రామస్థుల సమక్షంలో విచారణ చేయగా మిషన్ భగీరథ నీళ్ళు గత 2 నెలల నుండి రావడం లేదని సర్పంచ్ దృష్టికి తెచ్చానని బాధితుడు పిట్టల శ్రీనివాస్ తెలిపాడని స్పష్టం చేశారు. నీళ్ళు అడిగినందుకే నన్ను చితక్కొట్టి బూటు కాలితో తన్నడమేమిటని ప్రశ్నించాడని వివరించారు. ఈ విషయం గురించి గ్రామస్థులను అడుగగా వారి మధ్య గొడవ జరిగిన సమయంలో గ్రామస్థులు అక్కడలేమని చెప్పారు. నీళ్ళు అడిగితేనే వ్యక్తిపై దాడి చేసే పరిస్థితి ఏర్పడుతుందా అనే అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. మిషన్ భగీరథ నీటి గురించి ఏఈ కి చరవాణిలో మాట్లాడగా మరమ్మతుల పనులు జరుగుతుండడంతో నీటి సరఫరా చేయలేదని చెప్పాడని అన్నారు. ఇక నుండి రోజు విడిచి రోజు నీళ్ళు వస్తాయని తెలిపారని ఉద్ఘాటించారు. మిషన్ భగీరథ నీళ్ళు రాని నాడు ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేయాలని డిఎల్పిఓ అనిత పంచాయతీ కార్యదర్శి శ్రీశైలంకు సూచించారని చెప్పారు. బాధితుని పిల్లలు మాట్లాడుతూ.. మా నాన్న పిట్టల శ్రీనివాస్ కు ఏమైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. గ్రామ సర్పంచ్ గ్రామానికి తండ్రిలాంటి వాడని సమస్యలు వస్తే సర్ది చెప్పాలి. కానీ, మూర?త్వంతో పైశాచికంగా దాడి చేయడం అమానుషమని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ సమస్యల గురించి ఎవరైనా సర్పంచ్ జైపాల్ రెడ్డిని అడిగితే ఇలాగే వ్యవహరిస్తాడని గ్రామ ప్రజలు భయం గుప్పిట్లో బతకాల్సి రావచ్చేమోనని సందేహం వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు, రాజకీయ ప్రతినిధులు సర్పంచ్ కు నచ్చజెప్పాలని బాధితుని పిల్లలు, గ్రామస్థులు కోరారు.



## ఏంఈఓ, హెడ్ మాస్టర్ సస్పెన్షన్ లను ఎత్తివేయాలి: స్కూల్ వద్ద విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన

కోరుట్ల, సెప్టెంబర్ 23 (ప్రజాపాలన ప్రతినిధి): కోరుట్ల మండలం ఏకిన్ పూర్ ప్రైమరీ స్కూల్ లో విద్యా వాలంటీర్ల కోసం విద్యార్థుల తల్లిదండ్రుల నుండి డబ్బులు తీసుకున్నారన్న ఆరోపణలతో కోరుట్ల ఏంఈఓ, స్కూల్ హెడ్ మాస్టర్ ను మంగళవారం రోజున చేసిన విద్యాశాఖ ఆధికారులు సస్పెండ్ చేశారు. దీనిని నిరసిస్తు కోరుట్ల ఎంఇఓ నరేశం, ఏకిన్ పూర్ ప్రైమరీ హెచ్.ఎం రాజగంగారం ల సస్పెన్షన్ లను ఎత్తివేయాలని ఏకిన్ పూర్ ప్రైమరీ స్కూల్ వద్ద విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన చేశారు. అనంతరం కోరుట్లఆర్డీవోకు స్కూల్ విద్యా కమిటీ సభ్యులు సస్పెన్షన్ ఎత్తివేయాలని వినతిపత్రం సమర్పించారు.

## గ్రామీణ ప్రాంతాల్లో కి వచ్చి వ్యాక్సినేషన్ చేయడం హర్షణీయం



కోరుట్ల, సెప్టెంబర్ 23 (ప్రజాపాలన ప్రతినిధి): గ్రామీణ ప్రాంతాల్లో కి వచ్చి వ్యాక్సినేషన్ చేయడం హర్షణీయం అని , గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యం కోసం నేరుగా వచ్చి వారికి వ్యాక్సిన్ చేయడం ఎంతో శుభసూచకమని కల్లూరు గ్రామ సర్పంచ్ వనతాడుపుల అంజయ్య అన్నారు .కల్లూరు గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన వాక్సిన్ కేంద్రన్ని బుదవారం రోజున డాక్టర్ సునీత ప్రారంభించారు. ఈ సంధర్భంగా డాక్టరు సునీత మాట్లాడుతూ గ్రామంలోని స్త్రీలు, పురుషులు యువకులు అత్యధిక శాతం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల ఎంపీడీవో నీరజ, వార్డు మెంబర్లు ,కార్యదర్శి ,రెయిన్బో యూత్ సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి పట్టణం తెరాస ఉపాధ్యక్షుడిగా అట్టే సత్యనారాయణ నియామకం



బెల్లంపల్లి సెప్టెంబర్ 23 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి పట్టణం టిఆర్ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడిగా అట్టే సత్యనారాయణ రెడ్డి ని నియమించినట్లు ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తెలిపారు. ఈ సందర్భంగా గురువారం నాడు స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆయనకు నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ పదవులు తీసుకోవడమే కాదు పదవికి తగ్గట్టు పార్టీ అప్పగించిన పనులు చేయాలని అలా చేయనిచో తిరిగి తొలగించడం కూడా జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నూనేటి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్లు చిట్యాల మధు,రేవెల్లి విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయండి



మేడిపల్లి, సెప్టెంబర్ 23 (ప్రజాపాలన ప్రతినిధి) ఉప్పల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పోలీస్ ఉన్నతాధికారులతో పాటు ఉప్పల్ నియోజకవర్గానికి సంబంధించిన పోలీస్ స్టేషన్ల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి తదనుగుణంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయుటకు తగిన సలహా స్వీకరిస్తూ, అవసరమైన సూచనలను చేస్తూ సీసీ కెమెరాలు అవసరము అంచనాలు తయారు చేసి త్వరగతిన ఎమ్మెల్యే కార్యాలయానికి అందజేయాలని తెలిపారు. ఎమ్మెల్యే ప్రత్యేక నిధుల ద్వారా కెమెరాలను ఏర్పాటుకు వెంటనే నిధులను విడుదల చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి ఏసిపి శ్యాంప్రసాద్ ,కాచిగూడ ఏసిపి ఆకుల శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ లు ఉప్పల్ గోవిందరెడ్డి, నాచారం కిరణ్ కుమార్, ఉస్మానియా యూనివర్సిటీ రమేష్ నాయక్, కుషాయిగూడ మన్మోహన్, ఎస్ఐలు సాయికుమార్, సాయిలు, నాగరాజు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులను పర్యవేక్షించిన మున్సిపల్ కమిషనర్ స్వరూప రాణి



జగిత్యాల, సెప్టెంబర్ 23 (ప్రజాపాలన ప్రతినిధి): పట్టణములో హనుమాన్ వాడ విద్య నగర్ విజయపురి, మహాలక్ష్మి నగర్ మరియు పోచమ్మ వాడలలో పారిశుధ్య పనులను మున్సిపల్ కమిషనర్ స్వరూప రాణి పర్యవేక్షించారు. రహదారులపై, మురికి కాలువలలో చెత్త చేయవద్దని, వేయడం ద్వారా పందులు,కుక్కల ద్వారా అవి అట్టి పరిసరములను అపరిశుభ్రం చేస్తాయని కావున త్రి బిన్స్ ఏర్పాటు చేసుకొని మున్సిపల్ వాహనమునకు మాత్రమే అందించాలని అవగాహన కల్పించారు. బహిరంగ ప్రదేశములలో చెత్త వేస్తే జరిమానా వేసి చర్యలు తీసుకోనబడునని తెలిపారు. గృహిణి మురికి కాలువలో చెత్త వేయడం గమనించి అలా వేయవద్దని మున్సిపల్ వాహనమునాకు అందించాలని అవగాహన కల్పించారు. అలాగే పట్టణములో ఏర్పాటు చేసిన కోవిడ్ వ్యాక్సిన్ సెంటర్లు దేవి శ్రీ గార్డెన్, మహాలక్ష్మి టెంపుల్ మరియు కుర్మా సంఘంలలో ఏర్పాట్లు పర్యవేక్షించారు. ప్రతి ఒక్కరు తప్పని సరిగా వ్యాక్సిన్ వేయించుకోవలని రిసోర్స్ పర్సన్స్ ద్వారా ఇంటి ఇంటి కి సర్వే చేస్తూ అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. వీరి వెంట డీ.ఈ రాజేశ్వర్ మరియు సిబ్బంది ఉన్నారు.

## కొడిమ్యాల మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా డాక్టర్ పులి వెంకటేష్ గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక




కొడిమ్యాల సెప్టెంబర్ 23 (ప్రజాపాలన ప్రతినిధి): కొడిమ్యాల మండలం లో టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా డాక్టర్ పులి వెంకటేశ్ గౌడ్ ను నియమించి నందున పార్టీ శ్రేణుల్లో ఆనందం వెల్లివిరిసింది. మాజీఎమ్మెల్యే బొడిగె శోభ టిఆర్ఎస్ పార్టీకి ప్రాతినిధ్యం వహించినప్పుడు ప్రస్తుత చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ ఎమ్మెల్యే గా గెలుపు సాధించాలని రవి శంకరన్న సోదరసేన అనే వాట్సప్ గ్రూప్ ను క్రియేట్ చేసి పార్టీబలోపేతానికి ఎంతగానో కృషి చేసినందున మండలంలోని అన్నివర్గాల ప్రజలతో సత్ సంబంధాలు కలిగి అందరి మన్ననలను పొందినందున పార్టీ శ్రేణులు.. శాసనసభ్యులు రవిశంకర్ ఆలోచన అనుసారం తిరిగి పులి వెంకటేశ్ ను టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా నియమించడం జరిగింది,అంతే కాకుండా మండల కమిటీలో రోడ్డ శరత్ ను,పర్లపల్లి ప్రభుదాస్ లను ఉపాధ్యక్షులుగా,నేరెళ్ల మహేష్ ను ఎస్సీసెల్ అధ్యక్షులుగా,గడ్డం లక్ష్మా రెడ్డిని యూత్ కమిటీ అధ్యక్షుడిగా కొత్తూరు స్వామిని పట్టణ అధ్యక్షులుగా. అబ్దుల్ శుకుర్ ను మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా, బండి రాజును బిసిసెల్అధ్యక్షునిగఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది.,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాముపార్టీ కొరకు చేసిన కృషిని గుర్తించి తగిన పదవులను ఇచ్చినందుకు శాసనసభ్యులు రవిశంకర్ కు మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కృష్ణారావుకు కొడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ రాజనర్సింగరావుకు ఎంపీపీ స్వర్ణలతరాజనర్సింగరావుకు వైస్ ఎంపీపీ పర్లపల్లి ప్రసాద్ కు జెడ్పిటిసి ప్రశాంతి కృష్ణారావు కు కొండగట్టు దేవస్థానం డైరెక్టర్ ఓల్లాల లింగ గౌడ్ కు, ఏఎంసి చేర్మెన్ తిరుపతిరెడ్డి లకు పార్టీ శ్రేణులందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత ఎమ్మెల్యే కిషన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం,సెప్టెంబర్ 23 ప్రజా పాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజవర్గం యాచారం మండలం తక్కళ్ళపల్లి తాండ గ్రామానికి చెందిన రామవత్ మోతీరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ న రమావత్ మోతీ రామ్ ను పరామర్శించి గ్రామ సర్పంచ్ జగదీశ్ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 400000/- నాలుగు లక్షల చెక్కు ఇప్పించడం జరిగిందీ ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య సర్పంచ్లు రమావత్ జగదీష్ విజయలక్ష్మీ కిషన్ నాయక్ మండల ప్రధాన కార్యదర్శి పాశ్చా బాషా మండల నాయకులు పరికిషన్ రెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ మద్దెల శశికళ సభావట్ ప్రభావతి మరియు కొండల్ జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కౌన్సిలర్ ను పరామర్శించిన ఎమ్మెల్యే



బెల్లంపల్లి సెప్టెంబర్ 23 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి మునిసిపల్ 22 వ వార్డు కౌన్సిలర్ గడ్డం అశోక్ గౌడ్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించగా స్థానిక ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య గురువారం నాడు తన ఇంటికి పోయి పరామర్శించారు. ఈ సందర్భంగా అశోక్ గౌడ్ తో మాట్లాడుతూ సంఘటన వివరాలను తెలుసుకున్నారు, ఇలాంటి పరిస్థితుల్లోనే మనం మనోధైర్యంతో ఉండాలని, తల్లిదండ్రులే మనకు సర్వస్వం అని వారే మనకు ప్రథమ గురువులని వారు లేని లోటును మనం తీర్చలేమని ఆయనకు మనో మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సుదర్శన్,కాన్సిలర్లు రాములు నాయక్, టి ఆర్ ఎస్ నాయకులు బీమా గౌడ్, నూనెటి సత్యనారాయణ, తడక రవి,రెవెల్లి విజయ్,శ్రీధర్,రాజేందర్, మధు, ఇబ్రహీం, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం పిజియోథెరపీ శిబిరం



మల్లాపూర్, సెప్టెంబర్ 23 (ప్రజాపాలన ప్రతినిధి):మల్లాపూర్ మండల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని ప్రత్యేక అవసరాలు (శారీరకంగా వైకల్యం)గల 18 సంవత్సరాలలోపు పిల్లల కోసం ప్రతి బుధవారం ఫిజియో థెరపీ చికిత్స శిబిరాన్ని గురువారం ప్రారంభించారు. మండల కేంద్రంలోని భవిత కేంద్రం వైద్యులు డాక్టర్ ఇ.శివకుమార్ చికిత్స అందజేస్తారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల ప్రత్యేక ఉపాధ్యాయుడు బి.మల్లేశం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల టీచర్స్ ఏ.అనిత, వి.మంజుల, బి.రాజేందర్, ఎస్.కె మలాన్, టి.ప్రేమ్, బి.గంగాధర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.అనిల్, చిన్నారులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 27న ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు: జిల్లా కలెక్టర్ నిఖిల



వికారాబాద్ బ్యూరో 23 సెప్టెంబర్ ప్రజాపాలన : ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలను ఈనెల 27న ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ నిఖిల సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుండి గూగుల్ మీట్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఈ నెల 27 న జిల్లాలో 10వ తరగతి విద్యార్థులకు శుక్రవారం, శనివారం రెండు రోజులలో పెయింటింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించాలని, విజేతలకు 27న బహుమతులు ప్రదానం చేసేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులను భాగస్వాములు చేసి అధికారులు, విద్యార్థులతో ర్యాలీ నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారిని రేణుకదేవి, జిల్లా క్రీడలు యువజన సంక్షేమ శాఖ అధికారి హన్మంత్ రావు, డీఆర్డీఓ, డీఎఫ్ఓ శాఖల సహాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## ఎల్.వి.ఆర్ మెగా క్లాత్ షాపింగ్ మాల్ ను ప్రారంభించిన సంక్షేమ మంత్రి కొప్పుల ఈశ్వర్, హీరోయిన్ అనుఇమ్మానియేల్

జగిత్యాల, సెప్టెంబర్ 23 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాలలో ఎల్.వి.ఆర్ మెగా క్లాత్ షాపింగ్ మాల్ ను ప్రారంభించిన సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సినిమా హీరోయిన్ అనుఇమ్మానియెల్ స్థానిక ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ నిజామాబాద్ ఎమ్మెల్యే భిగాల గణేష్ గుప్తా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత మున్సిపల్ చైర్ పర్సన్ బోగ శ్రావణి వివిధ కౌన్సిలర్లు నాయకులు షాపింగ్ మాల్ ఫౌండర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. సారీస్ కిడ్స్ వేర్ మేన్స్ వేర్ సూటింగ్స్ చర్టింగ్స్ డ్రెస్ మెటీరియల్ తదితర క్లాత్స్ సరసమైన ధరలకు లభించునని తెలియజేశారు.


# ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓవి.దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నందు | ఎర్రుపాలెం | 7416156349 |


## ఎం.ఈ.ఓ మరియు ప్రధానోపాధ్యాయుల సస్పెన్షన్ ఎత్తివేయాలి: టీటీయు జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు



జగిత్యాల, సెప్టెంబర్ 23 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలో ఏకీన్ పూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజగంగారాం, మేడిపల్లి, కోరుట్ల ఎం.ఈ.ఓ గంగుల నరేశం సస్పెన్షన్ లను తీవ్రంగా ఖండిస్తూ ఇట్టి ఉత్తర్వులు వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ టీచర్స్ యూనియన్ టీటీయు జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు, ప్రధాన కార్యదర్శి వుజగిరి జామున రాణి ఉన్నత అధికారులను కోరారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగినందున గ్రామంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం బాధ్యతగా భావించి గ్రామ విద్యా కమిటీ మరియు తల్లిదండ్రుల కమిటీ నిర్ణయం తీసుకొని వాలంటీర్లను నియమించుకొని పాఠశాలను రక్షించాలని ప్రయత్నిస్తుంటే, రకరకాల రిపోర్ట్స్ రోజువారీగా కావాలని అనవసరమైన భారం మోపుతూ ఒక ఉపాధ్యాయుడు పూర్తిస్థాయిలో ధ్రువీకరణ పత్రాలు తయారు చేయడానికి అవసరమైన ప్రస్తుత కాలంలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం ఎలానో అధికారులు ఆలోచించాలి. ఆర్.టి.ఈ చట్టం ప్రకారం తరగతికి ఒక ఉపాధ్యాయుడు నియమించాల్సిన విద్యాశాఖ ఆ పని చెయ్యటంలేదు కాబట్టి ఈ క్లిష్టమైన పరిస్థితిలో గ్రామస్థులే తరగతికి ఒక ఉపాధ్యాయున్ని నియమించుకున్న గ్రామస్తులను అభినందించక పోగా అధికారులు ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవడం చాలా బాధాకరం. ఈ చర్యలు పై అధికారులు ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేసే విధంగా ఉన్నాయని, ప్రైవేట్ పాఠశాలలకు ప్రోత్సాహం అందించే విధంగా ఉన్నాయని టిటియు జిల్లా శాఖ భావిస్తోంది. ఆర్టీఐ చట్టం ప్రకారం తరగతికి ఒక ఉపాధ్యాయున్ని ఇవ్వాల్సిన విద్యాశాఖ గ్రామస్తులు ఆ బాధ్యత తీసుకుంటే ఉపాధ్యాయులను మండల విద్యాధికారిని సస్పెండ్ చేయడం తీవ్రంగా బాధిస్తున్న అంశం. ప్రధానోపాధ్యాయుడు మరియు మండల విద్యాధికారి పై తీసుకున్న చర్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ టీచర్స్ యూనియన్ టి.టి.యు జగిత్యాల జిల్లా శాఖ డిమాండ్ చేస్తుంది.

## ప్రజా సంగ్రామ యాత్రకి తరలి వెళ్ళిన కొడిమ్యాల మండల బిజెపి నాయకులు



కొడిమ్యాల, సెప్టెంబర్ 23 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నుండి ప్రజా సంగ్రామం యాత్ర.బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ గారి పాదయాత్ర కి మండలం నుండి బిజెపి ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు బండి సంజయ్ గారి పాదయాత్ర 28 వ రోజున ఉమ్మడి కరీంనగర్ జిల్లా సరిహద్దు లోకి పాదయాత్ర గా వస్తున్న సందర్భంగా కొడిమ్యాల మండలం నుండి పాదయాత్ర లో పాల్గొనడానికి పెద్ద సంఖ్యలో బిజెపి నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు. గురువారం నాడు తరలి వెళ్లారు . ఈ కార్యక్రమంలో బిజెపి కొడిమ్యాల మండల అధ్యక్షులు రేకులపల్లి రవీందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు నాంపల్లి రాజేశం ,చల్లా శ్రీనివాస్ రెడ్డి ,నీలగిరి గంగారావు ,మండల ప్రధాన కార్యదర్శులు గోపాల్ రెడ్డి, అంజయ్య, మహిళా మోర్చా అధ్యక్షురాలు పద్మ- జనార్ధన్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు సురకంటి ముత్యంరెడ్డి ,సింగిల్ విండో డైరెక్టర్ బండ నరసింహారెడ్డి, యువ మోర్చా మండల అధ్యక్షులు నాగరాజు, మండల బిజెపి నాయకులు ఎర్రోజు శ్రీనివాస చారి ,మచ్చ రాజు, గోల్కొండ రాజు, కడ కుంట్ల శోభన్, మల్లికార్జున ,ప్రశాంత్ గౌడ్, తిరుపతి ,మల్లేశం ,బిరయ్య మొగిలి వెంకటేష్ ,ప్రేమ్ కుమార్, బొల్లారం శంకర్ ,రాజు రెడ్డి, బైరి హరీష్ ,పెద్ది శ్రీను ,గంగాధర్ నాయకులు కార్యకర్తలు తదితరులు తరలి వెళ్లారు.

## ముఖ్యమంత్రి ప్రత్యేక నిధులు 3 కోట్లతో అభివృద్ధి పనులకు భూమి పూజ



జగిత్యాల, సెప్టెంబర్, 23 (ప్రజాపాలన ప్రతినిధి): ముఖ్యమంత్రి ప్రత్యేక నిధులు 3 కోట్లతో గొల్లపల్లిరోడ్, మోతేస్మశానవాటికలో అభివృద్ధి పనులను సంక్షేమ శాఖ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్, జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ జి.రవి, జెడ్పి చేర్పర్సన్ దావ వసంత, మున్సిపల్ చేర్పర్సన్ డా.బోగ.శ్రావణి ప్రవీణ్ భూమిపూజ చేసినారు. వారు మాట్లాడుతూ పట్టణమునకు గొల్లపల్లి రోడ్, మోతె రోడ్ వైకుంఠదా మాముల అభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రత్యేక నిధి ద్వారా 3 కోట్ల నిధులు మంజూరు చేశారని, వీటి ద్వారా బర్నింగ్ ప్లాట్ఫామ్, పాత్ వే, గ్రీనరీ, కమాన్, డ్రైనేజి సిస్టమ్, ఎలక్ట్రిక్ క్రిమిటోరియం, టాయిలెట్, లైటింగ్ వివిధ చేపట్టవలసిన అభివృద్ధి పనులకు సంబంధించి సూచనలు, సలహాలు అందజేశారు. పట్టణములోని వివిధ వైకుంఠదామముల అభివృద్ధి పనులు ప్రారంభించుకున్నామని వాటి కొన్ని పూర్తి చేసి వినియోగములోకి తీసుకువచ్చామని తెలిపారు.పట్టణ ప్రజలందరికి ఇబ్బందులు కలగకుండా అన్ని విధములుగా చర్యలు చేపడుతున్నామని, ప్రజలందరూ సహకరించాలని కొరినారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.ఆరుణశ్రీ, కమిషనర్ స్వరూప రాణి, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, గౌరవ కౌన్సిలర్లు, కో.అప్షన్ మెంబర్లు, తెరాస నాయకులు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాగేందర్ నోట బండి సంజయ్ మాట



అమీర్ పేట్, సెప్టెంబరు 23, ప్రజాపాలన ప్రతినిధి: బండి సంజయ్ కి కృతజ్ఞతలు ఇదేదో బిజెపి నాయకుడు పలికిన మాట కాదు. అధికార పార్టీ టి ఆర్ ఎస్ ఖైరతాబాద్ ఎం ఎల్ ఏ దానం నాగేందర్ నోటి వెంట వచ్చిన మాట. ఇది దానం పార్టీ మారడానికి సంకేతమా? అని చర్చించుకుంటున్నారు ప్రజానీకం. సోమాజిగూడ డివిజన్ కార్యకర్తల సమావేశం స్థానిక జయా గార్డెన్ లో జరుగగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న దానం నాగేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు డివిజన్ లోని అన్ని కమిటీ లకు నియామకాలు చేపట్టినట్లు తెలిపారు. తెలంగాణను అన్నపూర్ణ కు మారుపేరుగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దే అని అన్నారు.కేటీఆర్ ఆలోచన మేర నూతనంగా కులాల వారీగా వృత్తుల వారీగా కమిటీలను నియమించినట్లు ఆయన తెలిపారు. దావోస్ సభకు కేటీఆర్ కు ఆహ్వానం రావడం తెలంగాణ రాష్ట్రానికి, తెలంగాణ ప్రజలకు గర్వకారణం అన్నారు. కేటీఆర్ పై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు చూస్తే గురివింద గింజ సామెత గుర్తుకొస్తుందని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న తెరాస సీనియర్ నాయకుడు బండి రమేష్ కు కృతజ్ఞతలు తెలుపబోతు పొరపాటున బండి సంజయ్ కి కృతజ్ఞతలు అనడంతో నిర్ఘాంతపోవడం కార్యకర్తల వంతయ్యింది.తరువాత పొరపాటును సరిచేసుకుంటూ బండి సంజయ్ కూడా తెరాస లోకే వస్తారని తెలిపారు.దానం పార్టీ మారే అవకాశాలు ఉన్నాయని విమర్శలు వస్తున్న సమయాన ఇలా బండి కి కృతజ్ఞతలు అని అనడం పొరపాటో లేక మనసులో మాటో అని కార్యకర్తలు చర్చించుకోవడం విశేషం.



## కామినేని ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 23 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఏడవ వార్డు సీతారాంపేట గ్రామంలో గురువారం రోజు కామినేని హాస్పిటల్ నుండి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీ లత రాంబాబు మాట్లాడుతూ గ్రామ ప్రజలు డాక్టర్లకు సహకరించాలని దీనికి గాను గ్రామ ప్రజలందరూకి బిపి, షుగర్, కాళ్ల నొప్పులు, కంటి చూపు సంబంధించిన సమస్యలను టెస్టులు చేయించుకున్న వారికి మందులు ఇవ్వడం జరగింది. ప్రజలందరూ ఆరోగ్యంతో ఉండాలని కోరుకుంటూ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. పిలవగానే కామినేని సిబ్బంది రావడం జరిగింది వారికి కామినేని ఆస్పటల్ మేనేజ్ మెంట్ కు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ సుదర్శన్ రెడ్డి మరియు ఏడవ వార్డ్ కౌన్సిలర్ శ్రీ లత రాంబాబు డాక్టర్ల బృందం మరియు సీతరామ్ పేట గ్రామం టిఆర్ఎస్ పార్టీఅధ్యక్షుడు వంశి చందర్ రెడ్డి ఉపాధ్యక్షుడు నరసింహ ప్రధాన కార్యదర్శి రవి కార్యదర్శి కృష్ణ ప్రచార కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి గ్రామ పెద్దలు అందరూ ఆధ్వర్యంలో జరిగింది.

## సహాయ ఉపకరణాలు పంపిణీ చేసిన మంత్రి కొప్పుల



జగిత్యాల, సెప్టెంబర్ 23 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో వికలాంగులకు సహాయ ఉపకరణాలు పంపిణీ చేసిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ స్థానిక ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేశ్ కలెక్టర్ రవి నాయక్ అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ వైస్ జడ్పీ చైర్మన్ హరిచరన్ రావు మున్సిపల్ చైర్ పర్సన్ బోగ శ్రావణి జడ్పీటీసీలు ఎంపీపీలు అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక చుట్టుపక్కల చెత్తాచెదారం తొలగింపు



మేడిపల్లి, సెప్టెంబర్23 (ప్రజాపాలన ప్రతినిధి) : చిల్కానగర్ డివిజన్లోని స్మశాన వాటిక ప్రాంతంలో చెత్త పెరిగిపోయిందని స్థానిక ఎస్సీ సంఘం ప్రతినిధులు డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ కు తెలియజేయడంతో వెంటనే స్పందించిన కార్పొరేటర్ జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడి జెసిబితో స్మశాన వాటిక చుట్టుపక్కల ప్రాంతాలను పూర్తిగా శుభ్రం చేయించడం జరిగింది. స్థానిక ఎస్సీ సంఘం ప్రతినిధులు అడిగిన వెంటనే స్పందించి సమస్య పరిష్కారం చేసినందుకు కార్పొరేటర్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎదుల కొండల్ రెడ్డి, కొకొండ జగన్, సుభాష్, బిట్టు, కర్ణకర్,సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాక్సినేషన్ ప్రతి ఒక్కరు వేయించుకోవాలి




ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 23 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మండల పరిధిలో గురువారం రోజు కప్పపహాడ్ గ్రామ సర్పంచ్ సామల హంసమ్మ యాదగిరి రెడ్డి ఆధ్వర్యంలో మన గ్రామం లో వాక్సిలేషన్ సెంటర్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీటీసీ ఏనుగు భరత్ రెడ్డి ఉపసర్పంచ్ %వీణ% మునీర్ వార్డు మెంబర్స్ మరియు కో ఆప్షన్ మెంబర్ టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు యూ జెలందర్, టిఆర్ఎస్వి నిట్టు, జగదీష హనుమ ఫారెదా, అంగన్వాడీ టీచర్ గీత, సిపిఎం కార్యదర్శి జంగిలి దాసు, ఆశవర్కర్ చంద్రకళ, పాల్గొననున్నారు. వ్యాక్సిన్ చేసుకోనని వారి కోసం 18 ఎండ్లు నిండిన ప్రతి ఒక్కరికి కోవిషిల్డ్,కోవ్యాక్సిన్ మొదటి డోసు గాని,రెండవ డోసు గానీ వ్యాక్సిలేషన్ వేయించుకోవాలని .కరోనా బారిన పడకుండా ఇది ఒక్కటే మార్గము కావున ప్రతి ఒక్కరూ టీకా ఇప్పించు కోవాలి సర్పంచ్ సామల హంస అమ్మ సూచించారు.సమయము ఉదయము 9 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు ఈ రోజు, రేపు రెండు రోజులు నిర్వహించబడును ఈ కార్యక్రమంలో ఎల్ లై సి ఏజెంట్స్ సామల శ్రీనివాస్ రెడ్డి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ధారూర్ ఏఎంసి నూతన చైర్మన్‌గా ముచ్చర్ల సంతోష్ కుమార్ గుప్తా



వికారాబాద్ బ్యూరో 23 సెప్టెంబర్ ప్రజాపాలన : ధారూర్ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా ముచ్చర్ల సంతోష్ కుమార్ గుప్తాను నియమిస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గం సంవత్సర కాలపరిమితితో విధులు నిర్వహించనున్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా అవుసుపల్లి అంజయ్యను నియమించారు. మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గ సభ్యులుగా సబావత్ రాంశెట్టి నాయక్, బిపాషా బేగమ్, జాని వెంకటయ్య, పట్లోల్ల నర్సింహారెడ్డి, కుర్వ చంద్రయ్య, మస్తి రాములు, టి.లక్ష్మప్ప, పి.శ్రీనివాస్, ధారూర్ ( గ్రామం మరియు మండల్ ) ప్రైమరీ అగ్రికల్చర్ కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్, వికారాబాద్ జిల్లా వ్యవసాయాధికారి, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ వికారాబాద్, ధారూర్ గ్రామ సర్పంచ్ లను సభ్యులుగా కొనసాగేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ముచ్చర్ల సంతోష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ.. పార్టీ శ్రేయస్సు కొరకు అహర్నిశలు కృషి చేసిన వారికి అధినాయకత్వం తప్పక గుర్తిస్తుందని అన్నారు. ధారూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టుటకు సహకరించిన వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కు ప్రత్యేక కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. నాపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించి నన్ను ప్రోత్సహించిన నా శ్రేయోభిలాషులకు, హితైశులకు శుభాభివందనాలని ఉద్ఘాటించారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు సవినయంగా సావధానంగా వింటూ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఏ రైతు పట్ల వివక్షను చూపకుండా సమదృష్టితో న్యాయం చేస్తానని విశ్వాసం వ్యక్తం చేశారు.

## హేమ సాయి గ్రూప్ ఆఫ్ కంపెనీ వారిచే మాటూరు హైస్కూల్ విద్యార్థులకు నోట్ బుక్స్ వితరణ



మధిర సెప్టెంబరు 23, ప్రజాపాలన ప్రతినిధి: మధిర మండలంలోని మాటురు ఉన్నత పాఠశాల విద్యార్థులకు డిస్టిక్ ఎన్ఆర్ఐ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు మరియు మాటూర్ హైస్కూల్ పూర్వ ప్రధానోపాధ్యాయులు అయినటువంటి బుసా కోటేశ్వరరావు చొరవతో శ్రీమతి వెంకట కోటమ్మ చారిటబుల్ సొసైటీ, హైదరాబాద్‌లి వారిచే, మధిర మండల విద్యాశాఖ అధికారి శ్రీ వై ప్రభాకర్ చేతులమీదుగా విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు అందించడం జరిగింది ఈ సందర్భంగా ఏర్పాటు చేసికార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు శ్రీ దీవి సాయికృష్ణమాచార్యులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేయూత నిస్తున్న శ్రీమతి వెంకట కోటమ్మ చారిటబుల్ సొసైటీ చైర్మన్ మేడిశెట్టి నారాయణరావు, ఆ సంస్థ సభ్యులు పి శ్రీనివాసరావుపిహనుమంతరావులను అభినందిస్తూ మున్ముందు కూడా వారి సేవలు కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం దాతలను పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఎంఇఒ ప్రభాకర్ చేతులమీదుగా పూల మాల మరియు దుస్సాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేడిశెట్టి లీలావతి, ఎంపీటీసీ అడపాల వెంకటేశ్వర్లు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మేడిశెట్టి రామకృష్ణ రావు,పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ధారూర్ మండల టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా రాజు గుప్తా ఎన్నిక



వికారాబాద్ బ్యూరో 23 సెప్టెంబర్ ప్రజాపాలన: పార్టీ అధిష్ఠానం ఆదేశాలను వమ్ముచేయకుండా తుచ తప్పకుండా పాటిస్తే పార్టీ పరంగా తప్పకుండా గుర్తింపు లభిస్తుంది. అధినాయకత్వం ఆదేశాలే శిరోధార్యంగా భావించి కార్యకర్తలను సమన్వయంతో చైతన్యం చేయాలి. పార్టీ పరంగా జరిపే సమావేశాలను విజయవంతం చేయడానికి తనవంతు పాత్రను సమర్ధవంతంగా నిర్వహించాలి. అందరితో కలుపుగోలు తనం, ఓపికతో పనిచేయడం, అందరిలో ఒకనిగా మసలుకునేవానికి అందరిఆదరాభిమానాలు లభిస్తాయి. కృషితో నాస్తి దుర్భిక్షం ఆర్యోక్తిననుసరించి కష్టపడి పనిచేసిన వ్యక్తికి గుర్తింపు లభిస్తుందనడానికి ఉదాహరణ రాజుగుప్తా. ధారూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గా రాజుగుప్తా నిర్వహించిన విధులే నేడు ధారూర్ మండల టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా పదవి లభించడం విశేషం. వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ప్రోత్సాహం మరువలేనివని గుర్తు చేశారు. ఎమ్మెల్యే అప్పగించిన బాధ్యతను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. కార్యకర్తలకు ఎప్పుడూ అండగా నిలుస్తానని విశ్వాసం వ్యక్తం చేశారు.

# మండల కమిటీను ప్రకటించిన మండల పార్టీ అధ్యక్షుడు ధర్మారపు వేణు



దంతాలపల్లి, సెప్టెంబరు 23, ప్రజాపాలన ప్రతినిధి: దంతాలపల్లి మండల కమిటీను ప్రకటించిన నూతన దంతాలపల్లి మండలం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ధర్మవరపు వేణు మెయిన్ కమిటీలో అధ్యక్షులుగా ధర్మారపు వేణు, ఉపాధ్యక్షులు పొన్నాల ఉమేష్, అంకం సోమేశ్వర్, మల్లమ్ లింగయ్య ప్రధాన కార్యదర్శి గుండగాని యకయ్య యూత్ అధ్యక్షులు వీరబోయిన కిషోర్ ఉపాధ్యక్షులు అనపర్తి వీరన్న గుగులోతు యుగేందర్,దుబ్బాకుల ఐలయ్య, ప్రధాన కార్యదర్శి కొండ లింగమల్లు, బీసీ సెల్ అధ్యక్షులు పోన్నోటి బాలాజీ ,ఉపాధ్యక్షులు బండి నరసయ్య,మల్లం రవి, ప్రధాన కార్యదర్శి తులసి చంద్రమౌళి ఎస్సీ సెల్ అధ్యక్షులు మద్దిరాల వీరస్వామి, ఉపాధ్యక్షులు పస్తం వల్లయ్య ,గొడిశాల శ్రీనివాస్,పంతం విజయేందర్, ప్రధాన కార్యదర్శి మద్దిరాల రమేష్, యస్ టీ సెల్ అధ్యక్షులు గుగులోతు పోట్యా,ఉపాధ్యక్షుడు జతోతు కిషన్ నాయక్, బానోతు పంతు,ప్రధాన కార్యదర్శి జర్పుల సురేందర్, మహిళ అధ్యక్షురాలు కోరబోయిన గీరవాణి ,గుగులోతు అంజి,మంజుల, ప్రధాన కార్యదర్శి జయమ్మ సోషల్ మీడియా అధ్యక్షులు చిల్ల రామకృష్ణ, ఉపాధ్యక్షులు మల్లం ప్రవీణ్ మల్లె పాక మధు గా వివరించారు. రైతు విభాగం అధ్యక్షులు ముద్దుల సుధాకర్ రెడ్డి,ఉపాధ్యక్షులు నెల్లూరి యకయ్య,గుగులోతు లచ్చిరామ్,ప్రదాన కార్యదర్శి కొమ్మినేని వెంకతరంనర్సయ్య లు గా వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ వొలాద్రి మల్లారెడ్డి,పీ ఏ సీ యస్ చైర్మన్ సంపేట రాము,పార్టీ నాయకులు ,వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కె పౌండేషన్ అనాధ ఆశ్రమాన్ని సందర్శించిన సామాజిక సేవకులు




మధిర, సెప్టెంబరు 23, ప్రజాపాలన ప్రతినిధి:మాధవ సేవే మానవ సేవ అంటూ ఈరోజు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మధిర రెస్క్యూ టీం వారి ఆధ్వర్యంలో ఆర్కె ఫౌండేషన్ అనాధ ఆశ్రమాన్ని సందర్శించిన. పుతుంబాక కృష్ణ ప్రసాద్ . ఈ సందర్భంగా మాట్లాడుతూ రామకృష్ణప్రజలతోచేసే కార్యక్రమంలో మేము ఎప్పుడూ తోడుగా ఉంటామని అదేవిధంగా వృద్ధులకి ఈ కార్యక్రమం చేయటం ఎంతో సంతోషంగ్గా ఉందని తెలిపారు. కోమటి డి శ్రీనివాసరావు పసుపులేటి నాగేంద్రశ్రీనివాసరావు నరేష్. కార్యక్రమంలో మధిర రెస్క్యూ టీం దోర్నాల రామకృష్ణ నిస్సి జ్యోతి రామారావు వంశీ తదితరులు పాల్గొన్నారు.

## భట్టి కృషితో సీఎం సహాయ నిధి చెక్కులు మంజూరు



ఎర్రుపాలెం , సెప్టెంబరు 23, ప్రజాపాలన ప్రతినిధి:సప్టెంబర్ఎర్రుపాలెం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఆరుగురు లబ్ధిదారులకు %జూా% లీడర్ భట్టివిక్రమార్క కృషి తో ముఖ్యమంత్రి సహాయనిది నుండి ఆర్థికసహాయం కింద సహాయనిది చెక్కులు మంజూరీ చేయించారు. ఈరోజు మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ అద్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి చేతులమీదగా లబ్ధిదారులకు చెక్కులు అందచేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు,%ూజూ% ఉపాధ్యక్షులు కడియం శ్రీనివాసరావు,షేక్ జనిభాషా,నాయకులు షేక్ ఇస్మాయిల్, దేవరకొండ శ్రీను,పిల్లి బోస్ బాబు,టి మెరిచెన్నయ్య, యెస్ రాజేష్ డీ వేడుకొండలు,రోసియ్య తదితరులు పాల్గొన్నారు. లబ్ధిదారులకు,కొండలరావు సి ఎహ్ ఇనగాలి 39000/.శ్రీనివాసరావు వి ఎర్రుపాలెం 16500/. రామయ్య యూ వెంకటాపురం 6000/.వెంకట నారాయణ జిమామునూరు9000/.నాగేశ్వరరావు ఎమ్ ఎర్రుపాలెం 9500/.నాగమణి జి ఎర్రుపాలెం 16500/.

## శ్రీ దివ్య షిరిడి సాయిబాబా మందిరము నందు సాయి ప్రసాదం అన్నదానం వితరణ



మధిర, సెప్టెంబరు 23, ప్రజాపాలన ప్రతినిధి: గురువారం శ్రీదివ్య శిరిడి సాయిబాబాదేవాలయం మందిరము నందు సాయి ప్రసాదం దాతలుశ్రీ రంగా రాఘవ తండ్రి హనుమంత రావు గారుఅజార్ భరత్ కుమార్ మరియు శరత్ సాయికె లక్ష్మీ నరసమ్మ మరియు వెంకట గణేష్ భార్గవ్, శాంతి కుమార్, నాగ శిరీష, ప్రత్యూషఅమర నేని కృష్ణ ప్రసాద్ గారు ఉమాదేవి, గణేష్స్వర్ణ దేవి గారు ,సిహెచ్వీరభద్రం అన్నదానం చేసినారుఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీ దివ్య షిరిడి సాయిబాబా భక్తులు, శ్రీరంగా హనుమంత రావు , కమిటీ సభ్యులు, ఆచార్యులు పాల్గొన్నారు.

## హెూటళ్లను తనిఖీ చేసిన కమీషనర్ రమాదేవి



మధిర, సెప్టెంబరు 23, ప్రజాపాలన ప్రతినిధి:శ్రీయుత జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మధిర మునిసిపల్ పరిధిలో గల తోపుడు బండ్ల మీద ఆహార పదార్థాలు అమ్మే వారికి మరియు హెూటల్ యజమానులకు మధిర మునిసిపల్ కమిషనర్ రమాదేవి తనిఖీ చేసి ఆయా నిర్వాహకులకు సిబ్బంది కి పలు సూచనలు చేశారు. ప్రతి బండి వద్ద మరియు హెూటల్ వద్ద తప్పనిసరిగా చెత్తబుట్టలను వినియోగించాలని, చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఆహార పదార్థాలు పై ఈగలు వాలాకుండ తగు జాగ్రత్తలు తీసుకోవాలని లేనిచో చట్టపరమైన చర్యలకు భాద్యులు అవుతారని సూచించారు. కమీషనర్ తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫిజియోథెరపీ క్యాంపు ప్రారంభం



బోనకల్లు, సెప్టెంబరు 23, ప్రజాపాలన ప్రతినిధి:బోనకల్ మండలంగ్రామాల్లో గల దివ్యాంగ పిల్లల కొరకు ప్రత్యేకంగా ఫిజియోథెరపీ క్యాంపు బోనకల్ మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నూతనంగా ప్రారంభించడం జరిగింది. కావున మండలంలో గల దివ్యాంగ పిల్లలు ఈ యొక్క ఫిజియోథెరపీ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలని బోనకల్ మండలం విద్యాశాఖవారు కోరడమైనది. ఈ ఫిజియోథెరపీ క్యాంపు ప్రతి బుధవారం బోనకల్ మండల వనరుల కేంద్రం లో నిర్వహించబడును. ఈ సేవలకు ప్రత్యేక ఫిజియోథెరపీ డాక్టర్ ఏఈ ప్రసాద్ నిర్వహించబడును. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏఈ ప్రసాద్ మరియు ఐ ఇ డి టీచర్స్ దివ్యాంగ పిల్లల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## పే బ్యాక్ టు సొసైటీ పద్ధతిని అలవరుచుకోవాలి: అంబేద్కరిస్టులకు పుల్ల శంకర్ పిలుపు



హనుమకొండ, సెప్టెంబరు 23, ప్రజాపాలన ప్రతినిధి: గత కొంత కాలంగా కాన్సర్ వ్యాధితో బాధపడుతున్న హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన పుల్ల యాదగిరి చికిత్స నిమిత్తం స్థానిక అంబేద్కర్ నగర్ కు చెందిన కొంతమంది దాతలు సదరు కుటుంబానికి అయిదు వేల ఒక వంద రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ విషయంలో చొరవ తీసుకుని పలువురి దాతలు ముందుకు రావడంలోఅంబేద్కర్ యువజన సామాజిక కార్యకర్తలు పుల్ల శంకర్, దుప్పటి సురేష్, పోగుల నవీన్ లు సహాయపడ్డారు. యాదగిరి చికిత్సకు ఆర్థిక సహాయం అందించిన అంకిళ్ల నిరంజన్, మార్గం శ్రీకాంత్ , జన్ను వేణుగోపాల్,మాట్ల కుమార్,రాజ్ న్యూస్ రిపోర్ పబ్బు సతీష్,పుల్ల వర్షిత్,పుల్ల నవీన్,ఒసుకుల డేవిడ్ లకు సదరు కుటుంబం కృతజ్ఞతలుతెలిపిండింది. ఈ సందర్భంగా పుల్ల శంకర్ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ గారు చెప్పిన పే బ్యాక్ టు సొసైటీ నినాదాన్ని అర్థం చేసుకుని ముందుకెళుతున్నామని, డాక్టర్ అంబేద్కర్ గారు అందించిన రిజర్వేషన్ల ద్వారా బాగుపడిన ప్రతి ఒక్క అంబేద్కరిస్టు ఇలాంటి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## కరోనా వ్యాక్సిన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన వైద్యాధికారి డాక్టర్ వీరబాబు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు సెప్టెంబరు 23, ప్రజాపాలన ప్రతినిధి: కరొన వ్యాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్ బుధవారం మండలం లో పలు గ్రామాలలో మాచినేని పేట తండా ,చింతలతండ , నల్ల బండబోడు ,కరొన వ్యాక్సినేషన్ వంద శాతం పూర్తి చేశామని ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ వీరబాబు తెలిపారు ,అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాలలో వ్యాక్సినేషన్ పక్రియ పూర్తి స్థాయిలో చేస్తామని ఆయన తెలిపారు, బుధవారం మండలంలోని మాచినేని పేటతండా ,పెద్దతండ , జిత్య తండా ,చిన్నతండా, హరిజనవాడ ,చింతలతండ, నల్లబండబోడు ,ముద్దుల గూడెం , లైన్ తండా ,ఎలకల ఒడ్డు ,తదితర గ్రామాలలో వ్యాక్సినేషన్ వేయటం జరిగిందని ఆయన తెలిపారు, జలుబు ,దగ్గు ,జ్వరం, లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వ వైద్య అధికారులు సంప్రదించాలని ,ప్రతి ఒక్కరూ దూరం దూరం పాటిస్తూ మాస్కు తప్పనిసరిగా ధరించాలి, అని చేతులు ఎప్పటికప్పుడు శుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలి అని వైద్యాధికారి వీరబాబు తెలిపారు, కరోనా వాక్సిన్ పై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని అందరూ తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించుకోవాలని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ,ఆశ వర్కర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ కు వినతిపత్రంఅందచేత




నెల్లికుదురు,సెప్టెంబర్23 ప్రజాపాలన : వారసత్వంగా వచ్చే తన తాత వీఆర్ఏ పోస్ట్ ను తనకు ఇప్పించాలని కోరుతూ మండలంలోని రావిరాల గ్రామానికి చెందిన మండలి సతీష్ కుమార్ గురువారం తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సయ్యద్ రఫియుద్దీన్ కు వినతిపత్రం అందచేశారు. అనంతరం సతీష్ కుమార్ మాట్లాడుతూ.. తన తాత వెంకటయ్య పేరాపట్టా ఉండగా అతడు మరణించడంతో ఆ వారసత్వంగా వచ్చే వీఆర్ఏ పోస్టును తనకు ఇప్పించాలని వేడుకున్నాడు. తన తండ్రి మరణంతో తల్లి అయిన సావిత్ర గతంలో 5 సంవత్సరాల పాటు తాత్కాలికగా విధులు నిర్వహించిందని తెలిపారు. విద్యావంతుడైన, తన తల్లి చేసిన సేవలు గుర్తించి పోస్టింగ్ ఇప్పించాలని కోరారు.

## ఫోటో ఎక్స్పో గోడపత్రిక ఆవిష్కరణ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు, సెప్టెంబరు 23, ప్రజాపాలన ప్రతినిధి: అక్టోబర్ 1, 2 ,3 తేదీలలో జరగబోయే ఫోటో ఎక్స్పో ట్రేడ్ షో గోడ పత్రికను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూలూరుపాడు మండలం లో గురువారం ఫోటో ఫోటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు మారుతి ప్రకాష్ మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ కి సంబంధించిన కెమెరాలు, స్పేర్ పార్ట్స్ , ఫోటోగ్రఫీ ఉపయోగపడే డేటా, అతి తక్కువ లో దొరుకుతాయి అని ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ తప్పనిసరిగా ఫోటో ఎక్స్పో కి వెళ్లాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రటరీ సారంగపాణి మండల అధ్యక్షుడు ధరావత్ నరసింహారావు, ప్రధాన కార్యదర్శి భోగ సతీష్ , ఎస్.కె మన్సూర్ అలీ , మన్నె భాస్కర్, , అనుమల సతీష్ , రాజు , ప్రవీణ్, ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ తదితరులు పాల్గొన్నారు.




# క్రేజీ వెబ్ సిరీస్ లో...

# మరో హీరోయిన్ కు చాన్స్



దర్శక ద్వయం రాజ్ మరియు డీకే లు వరుసగా బాలీవుడ్ లో సూపర్ క్రేజీ ప్రాజెక్ట్ లను చేస్తూ స్టార్స్ గా మారిపోయారు. ముఖ్యంగా వీరిద్దరు తెరకెక్కించిన ది ఫ్యామిలీ మ్యాన్ వెబ్ సిరీస్ రెండు సీజన్ లు కూడా భారీ విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో ప్రస్తుతం వారు చేస్తున్న వెబ్ సిరీస్ పై అంచనాలు ఆకాశమే హద్దు అన్నట్లుగా ఉన్నాయి. ఈసారి వీరు చేస్తున్న వెబ్ సిరీస్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా రూపొందుతోంది. బాలీవుడ్ నుండి షాహిద్ కపూర్ నటిస్తుండగా కీలక పాత్రలో అమోల్ పాలేకర్ నటిస్తున్నాడు. ఇక సౌత్ లో స్టార్ అయిన విజయ్ సేతుపతి కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ ముగ్గురు కూడా ఎవరికి వారే ది బెస్ట్ అనడంలో సందేహం లేదు. ముఖ్యంగా అమోల్ పాలేకర్ జాతీయ అవార్డు గ్రహీత. ఆయన ఈ వెబ్ సిరీస్ లో నటించడం వల్ల మరింత క్రేజీగా మారిందని నెటిజన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ వెబ్ సిరీస్ లో రాశిఖన్నా నటిస్తున్న విషయం ఎప్పుడో తేలిపోయింది. తాజాగా ఈ వెబ్ సిరీస్ లో రెజీనా కూడా నటిస్తున్నట్లుగా విశ్వసనీయ సమాచారం అందుతోంది. సౌత్ ఆడియన్స్ కు ముఖ్యంగా తెలుగు ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు ఉన్న రెజీనా ఈ వెబ్ సిరీస్ లో నటించడం వల్ల ఖచ్చితంగా అందరి దృష్టిని ఆకర్షించే అవకాశం ఉంది. ఈవెబ్ సిరీస్ లో ఇప్పటికే రాశిఖన్నా ఉన్నప్పటికి ఈమెకు దక్కే ప్రాముఖ్యత ఈమెకే దక్కుతుంది అంటూ యూనిట్ సభ్యులు చెబుతున్నారు. వెబ్ సిరీస్ షూటింగ్ ఇప్పటికే ప్రారంభం అయిన విషయం తెల్సిందే. ఆమద్య రాశిఖన్నా ఇంకా ఇతర నటీ నటులు ఆన్ లొకేషన్ ఫొటోలు మరియు వీడియోలను కూడా రిలీజ్ చేయడం జరిగింది. ఈ వెబ్ సిరీస్ ను చాలా ప్రత్యేకంగా ప్రేక్షకులు చూస్తున్నారు. ఎందుకంటే ఇటీవలే వచ్చిన ది ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 2 ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. కనుక ఖచ్చితంగా ఎలాంటి డౌట్ లేకుండా వెబ్ సిరీస్ సక్సెస్ అవుతుందనే నమ్మకం అంతా వ్యక్తం చేస్తున్నారు. రెజీనా ఇప్పటికే నటిగా మంచి పాత్రలు చేసి నిరూపించుకుంది. బాక్సాఫీస్ వద్ద ఆమె నటించిన సినిమాలు బిగ్గెస్ట్ సక్సెస్ అవ్వలేదు కనుక స్టార్ హీరోల సరసన నటించే అవకాశాలు కాస్త తక్కువగా వచ్చాయి. అందుకే టాప్ స్టార్ హీరోయిన్ మెటీరియల్ అయినా కూడా రెజీనాకు లక్ కలిసి రాకపోవడంతో ఆమెకు ఆ స్థాయి దక్కలేదు. ఎట్టకేలకు ఒక మంచి వెబ్ సిరీస్ లో ఈమెకు మంచి పాత్ర దక్కడం వల్ల ఖచ్చితంగా ఇకపై అయినా రెజీనా ను స్టార్ హీరోలు పట్టించుకుంటారు అనే నమ్మకంను మీడియా వర్గాల వారు వ్యక్తం చేస్తున్నారు. బాలీవుడ్ నుండి కూడా రెజీనాకు ఈ వెబ్ సిరీస్ తర్వాత ఆఫర్లు వచ్చే అవకాశం ఉందంటూ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం అవుతోంది. మొత్తానికి క్రేజీ వెబ్ సిరీస్ లో మరో హీరోయిన్ గా రెజీనాకు ఛాన్స్ దక్కిన నేపథ్యంలో ఆ వెబ్ సిరీస్ పై మరింత ఆసక్తి కనిపిస్తుంది. ఈ వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కోసం అన్ని భాషల ప్రేక్షకులు చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అతి త్వరలోనే ప్రముఖ ఓటీటీ ఈ వెబ్ సిరీస్ ను స్ట్రీమింగ్ చేయబోతున్నట్లుగా చెబుతున్నారు.

# దసరా రేస్ నుంచి తప్పుకున్న 'కొండపొలం'?



ఏ హీరో అయినా తన మొదటి సినిమా సూపర్ హిట్ కావాలనే కోరుకుంటాడు. కానీ చాలా తక్కువమంది విషయంలో అలా జరుగుతూ ఉంటుంది. కానీ వైష్ణవ్ తేజ్ కి మాత్రం తొలి సినిమాతోనే బ్లాక్ బస్టర్ హిట్ పడింది. మెగా ఫ్యామిలీ నుంచి వచ్చిన ఈ కుర్రాడు తన తొలి సినిమాగా 'ఉప్పెన' చేశాడు. బుచ్చిబాబు దర్శకత్వం వహించిన ఈ అందమైన ప్రేమకథకు ప్రేక్షకులు నీరాజనాలు పట్టారు. భారీవసూళ్లతో పాటు విజయాన్ని తీసుకొచ్చి దోసిళ్లలో పెట్టారు. అప్పటికే వైష్ణవ్ తేజ్ .. క్రిష్ దర్శకత్వంలో 'కొండపొలం' సినిమా చేసి ఉన్నాడు. సాయిబాబు .. రాజీవ్ రెడ్డి నిర్మించిన ఈ సినిమాలో వైష్ణవ్ తేజ్ జోడీగా రకుల్ నటించింది. కీరవాణి సంగీతాన్ని సమకూర్చిన ఈ సినిమా 'కొండపొలం' అనే నవల ఆధారంగా రూపొందింది. కొండప్రాంతంలోని ఒక గిరిజన గూడానికి చెందిన ప్రేమకథగా ఈ సినిమా నిర్మితమైంది. చాలా తక్కువ సమయంలో క్రిష్ పూర్తి చేసిన సినిమా ఇది. అలాంటి ఈ సినిమాను దసరా పండుగ సందర్భంగా అక్టోబర్ 8వ తేదీన విడుదల చేయాలనుకున్నారు. ఈ రిలీజ్ డేట్ ను ఎనౌన్స్ చేశారు కూడా. కానీ ఇప్పుడు ఈ సినిమా ఈ తేదీన థియేటర్లకు రావడం లేదని తెలుస్తోంది. దసరా రేస్ నుంచి ఈ సినిమా తప్పుకుందని అంటున్నారు. ఇదే రోజున అఖిల్ సినిమా 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్ లర్' ప్రేక్షకుల ముందుకు రానుంది. బన్నీ వాసు నిర్మించిన ఈ సినిమాకి 'బొమ్మరిల్లు' భాస్కర్ దర్శకత్వం వహించాడు. అఖిల్ సరసన నాయికగా పూజ హెగ్డే అలరించనుంది. గోపీసుందర్ అందించిన సంగీతం ఈ సినిమాకి అదనపు బలంగా నిలుస్తుందని చెబుతున్నారు. ఈ సినిమాలో ఒక ముఖ్యమైన పాత్రలో ఈషా రెబ్బా నటించగా మిగతా పాత్రల్లో ఆమని .. మురళీశర్మ .. వెన్నెల కోశోర్ కనిపించనున్నారు. అఖిల్ వరుసగా భారీ బడ్జెట్ తో కూడిన సినిమాలు చేస్తూ వచ్చాడు. అయితే ఆయన రేంజ్ కి తగిన హిట్ మాత్రం ఇంతవరకూ పడలేదు. అలాంటి హిట్ కోసమే అఖిల్ వెయిట్ చేస్తున్నాడు. కరోనా కారణంగా ఈ సినిమా థియేటర్లకు రావడం ఆలస్యమైపోవడంతో ఆయన మరింత ఆసక్తితో ఉన్నాడు. ఈ సినిమాతో తాను అనుకున్న సక్సెస్ ను అందుకుంటాననే నమ్మకంతో ఉన్నాడు. ఇక ఆ తరువాత సినిమాగా ఆయన సురేందర్ రెడ్డి దర్శకత్వంలో 'ఏజెంట్' చేస్తున్న సంగతి తెలిసిందే.

# నా వాయిస్ కి ఎలాంటి ఢోకాలేదు: బప్పీలహరి



సంగీత దర్శకుడిగా .. గాయకుడిగా బప్పీలహరికి విపరీతమైన క్రేజ్ ఉంది. తన లుక్ తో పాటు తాను అందించే సంగీతం కూడా డిఫరెంట్ గా ఉండాలని ఆయన భావిస్తుంటారు. ఆయన అడుగుపెట్టడానికి ముందు బాలీవుడ్లో పాటలు సెలయేటి గలగలల మాదిరిగా సాగిపోతూ వచ్చాయి. బప్పీలహరి ఒక్కసారిగా పాటలకు పరుగులు నేర్పారు. ఉత్సాహంతో ఉరుకులు పెట్టించారు. కొత్త వాద్య పరికరాలను ఉపయోగిస్తూ కొత్త ప్రయోగాలు చేశారు. ఆయన పాటలు యువతకు కుదురులేకుండా చేశాయనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. కొత్తదనాన్ని కోరుకునే హీరోలంతా తమ సినిమాలకి ఆయనే పనిచేయాలనే కండిషన్ పెట్టే స్థాయిలో ఆయన తన ప్రత్యేకతను చాటుకున్నారు. గాయకుడిగా ఆయనది ప్రత్యేకమైన వాయిస్ .. సింగర్ గాను ఆయన పాటలకు కొత్త సంగతులు నేర్పారు. నిదానంగా .. నింపాదిగా ఉండటం తాపీగా సాగడం ఆయన వాయిస్ కీ గానీ .. బాణీలకు గాని తెలియదు. ఆయన పాటలు వినేవారికి ఎప్పటికీ ఎనర్జీ డ్రింక్స్ అవసరమే ఉండదు. అలా జోరుగా .. హుషారుగా ఆయన తన ప్రయాణాన్ని సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కరోనా రావడం వలన ఆయన వాయిస్ పూర్తిగా దెబ్బతిందనీ .. ఇక ఆయన పాడటం కష్టమేననే ప్రచారం ఊపందుకుంది. దాంతో ఆయన తాను బాగానే ఉన్నాననీ .. తన వాయిస్ కి ఎలాంటి ఢోకా లేదని చెప్పడం కోసం ఒక పాటను పాడి ఆ వీడియోను వదిలారు. ఈ పుకారుకు ఇంతకు మించిన విరుగుడు లేదన్నట్టుగా ఆయన వ్యవహరించారు. ఇక తెలుగులో బప్పీలహరి సంగీతాన్ని అందించిన ప్రతి సినిమా మ్యూజికల్ హిట్ గా నిలవడం విశేషం. ఆ జాబితాలో సింహాసనం .. గ్యాంగ్ లీడర్ .. రౌడీ అల్లుడు .. రౌడీగారి పెళ్ళాం .. రౌడీ ఇన్ స్పెక్టర్ .. బ్రహ్మ కనిపిస్తాయి. ఈ మధ్య రవితేజ హీరోగా వచ్చిన 'డిస్కోరాజా' సినిమాలోను ఆయన ఒక పాట పాడటం విశేషం.

# అంచనాలకు తగ్గట్టుగానే గానే 'లవ్ స్టోరీ' బుకింగ్స్.!


ప్రస్తుతం టాలీవుడ్ వీక్షకులు అంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న మోస్ట్ అవైటెడ్ చిత్రం "లవ్ స్టోరీ" ఇంకొన్ని గంటల్లో ప్రీమియర్స్ ఇంకొక్క రోజులో రిలీజ్ కి ఈ చిత్రం రెడీగా ఉంది. శేఖర్ కమ్ముల, చైతు, సాయి పల్లవిలా కాంబోలో స్టార్ట్ అయిన ఈ చిత్రం మొదటి నుంచి కూడా ఎన్నో అంచనాలు నెలకొల్పుకొని ఉంది. మధ్యలో పలు అవాంతరాలు వచ్చినా సినిమా పూర్తయ్యి అలా వాయిదా పడుతూ ఉన్నా కూడా థియేట్రికల్ రిలీజ్ విషయంలో మాత్రం ఆడియెన్స్ ఎక్కడా తగ్గలేదు. అందుకే ఇప్పుడు సరైన సమయం అని మేకర్స్ రిలీజ్ కి రెడీ చేశారు. మరి సరికొత్త రిలీజ్ డేట్ ఇచ్చి బుకింగ్స్ ఓపెన్ చెయ్యగా ప్రతీ చోట కూడా సాలిడ్ బుకింగ్స్ జరుగుతున్నట్టు తెలుస్తుంది. ముఖ్యంగా ఓవర్సీస్ మార్కెట్ లో అయితే లవ్ స్టోరీ ప్రీమియర్స్ తోనే మంచి ఓపెనింగ్స్ అందుకునేలా ఉందని తెలుస్తుంది. ఇప్పటికే అక్కడ రెండు లక్షల డాలర్స్ మార్క్ ను కూడా క్రాస్ చేసినట్టు తెలుస్తుంది. దీనిని బట్టి లవ్ స్టోరీ పై అంచనాలు ఏ రేంజ్ లో ఉన్నాయో మనం అర్థం చేసుకోవచ్చు. మరి కాంబో నుంచి రేపు ఎలాంటి మ్యాజిక్ జరగనుందో వేచి చూడాలి.




# మోహన్ బాబుతో అన్ని విషయాలు అలీ చెప్పించేనా?



లుగు బుల్లి తెరపై ఇప్పటి వరకు ఎన్నో టాక్ షో లను మనం చూశాం. అయితే కొన్ని కొంత కాలం వరకు వచ్చి కనిపించకుండా కనుమరుగయ్యాయి. కాని అలీతో సరదాగా మాత్రం సుదీర్ఘ కాలంగా కొనసాగుతూ వస్తోంది. ప్రతి వారం కూడా అలీ కొత్త కొత్త గెస్ట్ లను సీనియర్ లను తీసుకు వచ్చి ప్రేక్షకులకు వారి గురించి మరింతగా తెలిసేలా చేస్తున్నాడు. బాక్సాఫీస్ వద్ద సూపర్ డూపర్ హిట్స్ దక్కించుకున్న హీరోలు హీరోయిన్స్ మొదలుకుని కొన్ని సినిమాలతోనే కనుకమరుగు అయిన నటీ నటుల వరకు ఎంతో మందిని టెక్నీషియన్స్ గురించి ప్రేక్షకులకు చెప్పిన అలీ 250 వ ఎపిసోడ్ కు వచ్చింది. ల్యాండ్ మార్క్ ఎపిసోడ్ అవ్వడం వల్ల ఈ ప్రత్యేక ఎపిసోడ్ కు ప్రత్యేక గెస్ట్ గా మోహన్ బాబును ఆహ్వానించడం జరిగింది. ఇటీవలే మంచు వారి అబ్బాయి విష్ణు ను తీసుకు వచ్చి ఆయన్ను ఇంటర్వ్యూ చేసిన అలీ తాజాగా 250 ఎపిసోడ్ కోసం మోహన్ బాబును తీసుకు వచ్చాడు. సహజంగా అయితే మోహన్ బాబుతో ఇంటర్వ్యూ అంటే అంతా కూడా కాస్త భయపడుతూ ఉంటారు. ఎంతో మంది స్టార్స్ ను ఇంటర్వ్యూ చేసిన వారు కూడా మోహన్ బాబును ఇంటర్వ్యూ చేయడం అంటే కాస్త వెనుక ముందు ఆడుతారు. ఎందుకంటే ఆయన్ను ఏ ప్రశ్నలు అడిగితే ఎలా రియాక్ట్ అవుతారో అర్థం కాదు. అందుకే ఆయన్ను కాస్త సున్నితమైన ప్రశ్నలు అడగాల్సి ఉంటుంది. అది కాకుండా ఆయన వేసే ఎదురు ప్రశ్నలకు కాస్త జాగ్రత్తగా సమాధానాలు చెప్పకుంటే ఏమైనా అనే అవకాశాలు ఉంటాయి. అందుకే ఆయన్ను ఇంటర్వ్యూ చేయడం కంటే ఊరికే ఉన్నది ఉత్తమం అనుకునే వారు చాలా మంది ఉంటారు. అందుకే ఆయన ఇంటర్వ్యూలు చాలా చాలా తక్కువగా ఉంటాయి. ఆయన్ను అన్న అని పిలిచే అలీ ఇంటర్వ్యూ కోసం పిలిచాడు. అలీ ఇంటర్వ్యూలు అంటే కాస్త పర్సనల్ విషయాలను కూడా అడిగే సందర్భాలు చాలా ఉంటాయి. అలా చాలా మంది సెలబ్రెటీలకు సంబంధించిన తెలియని విషయాలను అలీ మనకు తెలియజేశాడు. కాని మోహన్ బాబు నుండి అలాంటిది ఏ ఒక్క తెలియని విషయమైనా అలీ రాబట్టగలడా అంటూ కొందరు ఆసక్తిగా చూస్తున్నారు. అలీతో సరదాగా 250 ఎపిసోడ్ కు సంబంధించిన ప్రోమోను తాజాగా యూట్యూబ్ ద్వారా విడుదల చేశారు. మోహన్ బాబు కు స్టూడియోలకు భారీగా వెల్ కమ్ చెప్పడంతో పాటు చాలా స్పెషల్ ట్రీట్మెంట్ ఇవ్వడం జరిగింది. ఇక ఎపిసోడ్ కు సంబంధించిన ప్రోమోలో అయితే ఎలాంటి వివాదాస్పద ప్రశ్నలు అడగలేదు. మోహన్ బాబుతో ఏదైనా ప్రత్యేక విషయం.. ఎవరికి తెలియని విషయాలను అలీ అడిగి ఉంటాడా అనేది చూడాలి. మోహన్ బాబు చాలా విషయాలను ఈ టాక్ షో లో చెప్పి ఉంటాడు.. కాని కొన్ని ఆసక్తికర విషయాలు.. ఆయన కొడుకులు మరియు కూతురు గురించిన విషయాలను మోహన్ బాబు చెప్పాడా అనేది చూడాలి. ఈ ఎపిసోడ్ ఖచ్చితంగా అత్యధికులు చూసే అవకాశాలు ఉన్నాయి.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989